

# రమణశ్రీ

*ఆ జీవితమే అంత. ఒక ఎడారి. తీరని కోరికల దాహానికి ఎండమావుల ఆకర్షణ ప్రభావం తోడు. నిజంకావని తెలిసినా ఆశ చావదు.*


---

రాఘవయ్యకు నిరాశ మిగిలింది. ఇంతమంది కొడుకులుండీ ఈ కర్మేమిటో తనకు అర్థం కావడం లేదు.

పెద్ద కొడుకు చంద్రశేఖరం పెద్ద ఆఫీసరై భార్యచేతిలో కీలుబొమ్మలా సంసారం చేస్తూ గంపెడు పిల్లల్నికని, కనీసం తన్ని కన్న తల్లితండ్రు లొకరున్నారనైనా జ్ఞప్తిలో లేకుండా మబ్బుతెరలు క్రమ్ముకుపోయిన మనిషి.

తండ్రి కొడుకును ప్రాధేయపడుతూ వ్రాసిన ఉత్తరాలన్నీ తపాలా సింధుశాఖనించి తనచేతుల్లో పడగానే చి. కా. బు.లోకి విసిరి కొడతాడు. లేక

హెడన్సా




మూలవ్యాధుల

నుండి

త్వరితగతిని

నిరపాయముగ

నివారణ

కలిగిస్తుంది

హెడన్సాలో స్వర్ణభస్మము పోగొట్టు

మందులేవి లేవు—బట్టలకు మరకకాదు.

DZ-1285 TG




ఆశ్చర్యకరమైన వార్త

కొత్తగా కనిపెట్టబడినది

పిక్నిక్ పాకెట్ రేడియో

ధర సగానికి తగ్గింపబడినది

జపాన్ కనిపెట్టిన పాకెట్ రేడియో, చాల చిన్న సైజుది తేలికైనది. ప్రపంచంలో ప్రతి స్టేషనూ స్థానికంగా వినబడుతుందని గ్యారంటీ ఇతర రేడియోలకన్న నామమాత్రపు ఖర్చులతో



వాడదగినది. అనువై, అందమైనది. వినటానికి సిద్ధంగా బైసిప్పుతో సహా పంపబడును. 3 సం. ల గ్యారంటీ. మరమ్మతులు ఉచితం. ధర రు. 27/—, స్పెషల్ నం. Lt. 77 ధర రు. 32/—, డీలక్స్ నాణ్యత నం. GM 156 రు. 45—50: వి. పి. పి. చార్జీలు రు. 3—50, అదనం. రేడియోకు తోలుకేసు రు. 5—50. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

**MADRAS TRADERS (APR)**
**Post Box 1578, Delhi-6**


# పరాజితులు

పోతే ఇళ్లాలు కుంపటి అంటించుకోవడానికి లొక్కుంటుంది. అందులో రాఘవయ్య తండ్రిగా తనకేం వ్రాసేది తనకు తెలుసు... ఎంతసేపూ డబ్బు...డబ్బు....డబ్బు. ఇక రెండవ వాడు సుబ్బారావు అగ్రికల్చరు డిపార్టుమెంటులో పనిచేస్తూ రైతులమంచి ఇబ్బడి కిబ్బడి డబ్బు గుంజుతూ రెండుచేతులా సంపాదిస్తున్నా తను పండించిన సంసార సంతానానికే చాలదంటాడు. అంతా తనపోలిక!

ఇక మూడవ వాడు ఎస్. ఈ. రైల్వేలో కలక్టరుగాని కలక్టరు...ఉన్న ఊళ్లో ఉండకుండా భార్య నొకస్టేషన్‌లో వదిలి, డ్యూటీ మీద డ్యూటీలో అహర్నిశలూ రైళ్లమీద దొంగ ప్రయాణికుల్ని వేటాడుతూ తిరుగుతూ ఉంటాడు. నవీన నాగరకత ప్రసాదించిన భార్య చీరలకూ ఫేషన్లకే సరిపోవడం లేదు తన జీతమని వాపోతాడు.

సుభద్రకన్న పెద్దవాళ్లు ఇద్దరాడబిడ్డలు సంసారసాగరంలో జీవన నౌకలమీద భర్తలతో ప్రయాణం చేస్తున్నవారు. వారిని గురించి రాఘవయ్యకు బెంగ లేదు!

సుభద్రకన్న పెద్దవాడొకడున్నాడు. చదువు సంధ్య అంటక, ఊళ్లన్నీ తనవిగా తిరుగుతూంటాడు. ఇంటి కెప్పుడొస్తాడో, ఎప్పుడు పోతాడో? ఈ సంసారంతో ఏమాత్రం నిమిత్తం లేని నిరంతర స్వేచ్ఛా విహారి! బ్రాకెట్లకంపెనీకి చీట్లు వ్రాస్తుంటాడు... బళ్లకు, కావిళ్లకు, గంపలకు నీళ్లపేసి, ఆ నీళ్ల సమూలు చేస్తూంటాడు. రాఘవయ్యకు తన్ను గురించిన బెంగ కూడా కరిగిపోయింది.

తక్కిన వాళ్లు నలుగురూ చిన్నపిల్లలు. ముక్కుపచ్చలారని బిడ్డలు..... అందరి భవిష్యత్తు తీర్చిదిద్దినట్లు ఈ పిల్లలకూ చదువు సంధ్యలు చెప్పించి జీవితపథంమీద గీత మీరు చూసుకోండని వదిలివేసి జీవితం సార్థకంచేసుకొని సంతానాన్ని భాస్వంతంచేసి విశ్రాంతిగా మరణించాలని రాఘవయ్య ఆశ!

ఇల్లు శిథిలావస్థలో ఉంది. ఏనాడో ఒక్కుమ్మడి కుప్పకూలిపోయేలా...తన కప్పుక్రింద తలదాచుకున్న సంతానంతో సహా భూగర్భ పాతాళం లోతులకు మునిగిపోతే, అప్పుడు కొన్ని శతాబ్దాలకు భూగర్భశాస్త్రజ్ఞులు ఒక్కో ఎముక, ఒక్కో ఇటుక వెలికి తీస్తారు!... మానవుని ఆ అస్థికలన్నీ చరిత్రకందని పాతా ళెన్నో విప్పిచెప్పుతాయి!

ఇల్లు ఏనాడో అప్పుల్లో మునిగిపోయింది, పీకలమొయ్యా తిన్నఋణదాత కంఠంలో ఊపిరిసలపని భోజనంలా......

ఇల్లంతా వెదికింది ఏడబ్బాలోనైనా సార సాటునైనా ఇన్ని బియ్యపుగింజలు దాచిఉంచానేమో అనేఅనుమానంతో.. కాని అన్నీ నిండుకొన్నాయి. సంగీతపాఠం చెప్పించుకొనే ఇంటి వాళ్లు జీతం ఇవ్వడానికి రేపూమాపూ అని వాయిదాలు వేస్తున్నారు. తను గట్టిగా ధైర్యం చేసి అడగడానికి అభిమానం కొట్టవస్తున్నట్లుంది. దగ్గరపడి ఆమగవాళ్లనెలా అడగడం? ఆ అమ్మాయిని తెచ్చివ్వమంటే, అదోలా ముఖంపెట్టి, 'మా అన్నయ్య నడగండి, సుభద్రమ్మగారూ! నన్నుకోప్పడుతారు' అంటుంది నన్నగా.

ఆ అమ్మాయి అన్నగారి భార్య చనిపోయి సంవత్సరం అయిందట ! ఆ విచారంతో దిగులుతో క్రుంగిపోతున్నాడట.... అవన్నీ తనకెందుకో, అయింటివాళ్లు చెవిలో చెరిగి పోస్తుంటారు!

బయట ముష్టివాడు, 'అమ్మా! నాల్రోజుల్నించి తిండిలేదు. పిడికెడు బియ్య మెయ్యించండమ్మా! పున్నెముంటుంది. కలకాలం పిల్లాపాపలతో వర్ధిల్లుతారు. సిరీ సంపదలతో కలకలలాడుతూ ఉంటారు'—అంటూ దీవిస్తున్నాడు.

సుభద్ర కోపోద్రేకంతో ముష్టివాణ్ణి కసిరి కొట్టింది. పొద్దుమేన్ను వెతుక్కుంటూ వెళ్లిపోయిన తండ్రి ఇంకా తిరిగి రాలేదు. సుభద్రకూడా తాత్కాలికంగా క్షణికమైన ఆశకులోనైంది. తన అన్నగార్లలో ఎవరేనా పాతికో పరకో మనియార్డరు చేయకపోతారా? ఇల్లుగడవక పోతుందా?—అని.

ఇంతలో ఆయుర్వేదనిలయంలో మందులు నూరడానికి, చిల్లర మల్లర పనులు చేయడానికి కుదురుకొన్న తమ్ముడు ఆకలితో అవురావురుమంటూ వచ్చి, 'అక్కా! పొద్దుట చద్దెన్నం తినలేదుగా! అన్నంపెట్టు. ఆకలేస్తోంది'—అని పీటవేసు క్కూర్చున్నాడు.

సుభద్ర సహోదర హృదయం కోరంతో కోరినట్లు అయింది!

తమ్ముడు దిగాలుపడి పొయ్యివంక మిర్రి మిర్రిచూశాడు. కడుపు మండుతూంది గాని... పొయ్యి మండటం లేదు.

'తమ్ముడూ! నాన్న బియ్యంతేడానికి వెళ్లాడ్రా! ఇంకా అన్నం వండలేదు. గంటపొయ్యాక రా! ఈలోపులో వండివారుస్తా' అని సాగనంపింది ఒకచెంప కన్నీళ్లతో.

తల్లికి కావిరోగమొచ్చి, జబ్బు నయం చేయించుకొనేందుకు విశాఖపట్నంవెళ్లిపోబట్టి ఈ సంసార బాధ్యతలన్నీ నెత్తిన కూర్చున్నాయి.

ఇల్లంతా బాధ్యత పట్టినట్టు కలయజూసింది దుఃఖాశ్రువులతో—చవుడు డుల్లిపోతున్న గోడల్లోంచి రోజుకిన్ని సున్నంపెళ్లలు విరిగి పడుతున్నాయి. కప్పుమీంచి లేచిపోతున్న పెంకుల కంతల్లోనుంచి దేవుడు ఆ ఇంటి దరిద్రాన్ని తొంగి చూస్తున్నట్టుంది!

దూలాలకు మూల మూలలకు పట్టిన సాలెగూళ్లు బూజుకట్టిన రాజరికం కాపురం చేస్తున్నట్టుంది.

ఆ ఇంట్లో సిరి, చరణాలుమోపని వట్టి ఇంటి పేరు మాత్రం మిగిలించి వెళ్ళిపోయింది.

రాఘవయ్య తొందరగా ఇంట్లో అడుగు పెడుతూ, 'చూడమ్మాయి! అమ్మదగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది..మందు నీళ్లకూడా గొంతు దిగడం లేదట! ముక్కులోంచి గొట్టా లెక్కించి పోస్తున్నారట!... ఇంజక్షన్లవీ యిస్తున్నారట! ఏం జబ్బో, ఏం రోగమో? అతీగతీ అందకుండా ఉంది... అల్లుడు రాస్తున్నాడు'— అని ఉత్తరం చదివి వినిపించాడు.

సుభద్రకు ఉత్తరంగాని ఉత్తరంలోని అంశాలుగాని ఏవీ తలకెక్కక, 'మనీ ఆర్డర్లేం రాలేదా నాన్నా' అంది ఆత్రంగా.

రాఘవయ్య నీరసంగా గొంతెత్తాడు.

'ఐతే.. ఇంకా వంటకాలేదన్నమాట.'

'బియ్యం విండుకొన్నాయి. ఇంటివాళ్ళ ఇంకా జీతమివ్వలా?'

'ఇంటేల్లిపాదీ ఈరోజు వస్తేనన్నమాట! చుట్టుపక్కల వాళ్లెవరూ అప్పివ్వరు. కొట్టువాడు మరింత ఖండితం...'

'తమ్ముడి జీతం అడిగితేనో నాన్నా!'

'వద్దమ్మా! వద్దు! నెలాఖరయితేనేగాని గుమ్మంలో అడుగు పెట్టొద్దన్నాడు. అంత ఆత్మాభిమానం చంపుకొని నేవెళ్లలేను'— ముడతలు పడిన ఒడలు పరువు ప్రతిష్ఠల కోసం, మానాభిమానాలకోసం ఆవేశపడుతున్నది. బిక్కచచ్చి, చేతికంది వచ్చాడనే స్వార్థంతో చదువు మాన్పించి, తమ భుక్తి గడవడం కోసం ఆయుర్వేద నిలయంలో మందులు నూరడానికి పెట్టాడు. ఆ మందులు నూరడం కుర్రవాడికి ఒక పట్టాన పడక—ఒక్కోరోజు చేతులు మంట లంటాడు. మరో రోజు వళ్ళు దురదలని వాపోతాడు. పుటాలుపెట్టే మందుల వల్ల కళ్ళ పొగలుమారి సెగలు కక్కుతాడు. ఒక్కోనాడు ఏవో భేదులు నూరి వాంతులు చేసుకొంటాడు.

తల్లి దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరం క్రింద పడి నేలమీద పొర్లాడుతూంది. సుభద్ర ఉత్తరంతీసి పదే పదేచదివి,

'అమ్మా! ఈ సంసారసాగరంలో ఆవిర్భవించిన అమృతాన్ని కొడుకులూ కూతుళ్లకీ పంచి, హాలాహలాన్ని కంఠంలో ఇముడ్చుకొన్న మాతృమూర్తివి. అలాటిదీ కష్టకాలంలో— కొడుకులెవరూ ఆదుకోపోగా అల్లుడు ఆదుకొన్నాడు. అదే పదివేలు! నువ్వు రోగకూపం నుంచి బయటపడితే మాకదేచాలు'—అని మనస్సులో అనుకొంది.....

తనతల్లే ఉంటే ఈవిషమ సమస్య నెలా కడ తేర్చునో?... బళ్లోకి వెళ్లిన పిల్లలు ఆవు రావురుమంటూ వచ్చిపడతారు. తమ్ముడుకూడా గంపెడాశతో కడుపునింపుకోవడానికి వచ్చి వాలతాడు.

ఇంత నికృష్టమైన గడ్డురోజు మరి ఈ జీవితంలో చూడనేమో—అనిపిస్తూంది.

ఇక ఒక క్షణంకూడా నిలవడానికి మనస్కరించక తానే బయల్దేరింది, మనసులో గమ్యాన్ని నిర్దేశించుకొని—ఇరుగు పొరుగుల్ని అప్పడగడానిక్కాదు! తమ కెవ్వరూ పెట్టరని తెలుసు!

అడుక్కునే బిచ్చగాడు సందులో ఇంటి ముం దగుపించాడు. గిన్నె నిండా బియ్యం పొంగు వారుతున్నాయి. అయినా వాడి కింకా ఆశ చావలేదు. మరిన్ని బియ్యం ప్రోవు చెయ్యాలనే స్వార్థం పెనుగులాడుతూంది.

సుభద్ర మనోవలయం చుట్టూ 'ఆశాపాశ మ దెంతయో నిడుపు, లే దంతంబు'....అన్న పద్యం గింగిరాలు తిరుగుతూంది.

కాలు సాగిన చోటికి చక చక అడుగులు పడుతున్నాయి. ఈ గడ్డు రోజు గొడ్డు సమస్య గొడ్డలితో పగలగొట్టడం కోసం .. తనకీయ వలసినవాళ్ళనుంచి వసూలు చేసుకోవడం కోసం... వాళ్లింటికి బయలు దేరింది. ఇందులో ఆక్షేపణేముంది? సిగ్గు పడవలసిందేముంది?.. నెల నాళ్ళ గొంతు చించు కుంటే అయిదు రూపాయిలిస్తారో లేదో?

సందు మళుపులో —ఎవరో పాపం! ఇద్దరు సానుభూతి పరులు... తన వైపు ఆసక్తిగా పరిశీలిస్తున్నట్టున్నారు. తన గురించి వాళ్లకెందుకో ఆత్రం? . . వాళ్ల చేతుల్లో దొంతర్ల కొద్దీ పుస్తకాలు మూలుగుతున్నాయి.

వ్యక్తావ్యక్తంగా వాళ్ల ఆలాపనలు తన చెవుల్ని తాకి చెల్లాచెద రవుతున్నాయి.

'పాపం! మాజీ మాస్టరు రాఘవయ్య గారి కూతుర్రా! యన్ లేని యంగ్ విండో..వ్...'

'ఓహో! మన పక్క వీధి సందులో నల్ల తోలులా వ్రేలాడే కోటూ.. ఆయనా! .. ఎవరేనా పునర్వివాహం చేసుకొంటే బాగుండి పోను! పాపం! ఇంత చిన్న వయస్సులో.......'

సుభద్రకు వాళ్ల ఆకలి చూపులు వెన్నంటి వెన్నంటి తరుముతున్నట్టయింది. ఈ ఆకతాయి వాళ్లకు తనంటే ఎందుకంత మొసలి కన్నీళ్ల సానుభూతి? ... ఈ పని లేని మగ ధీరులంతా ఆషాఢ భూతుల్లా వెంట పడి, వెంట పడి చివరికిన్ని దీవెనలు తలమీద కురిపించుకొంటారు!

'చిన్న వయస్సులో ... 'అన్న పదాల్లో భావాలు పూర్వాపరాల్ని పునర్విభజిస్తూ, తన గుండెల వెనక శోక వాహినులు పాయలు పాయలుగా చీల్చుకు ప్రవహించ సాగాయి.

పొడుగయిన తన నీడ తన పాదాల అడుగు జాడల్లో తడబడి కురచ నవుతూంది! తమ ఇంటి వంటి పెట్టుకు జీవించే జీవుల ఆకలి నిట్టూర్పులకు—తన అడుగుల చప్పుడు తడ బడుతూన్నట్టుంది!

'పునర్వివాహమా? . . . ' ఇంకా నయం! పితృ దేవతా లోకమంతా తమ మీద కట్టు గట్టుకొని దండెత్తి రాదూ? తన మొగ మెరుగని మొదటి భర్త కిందికి దిగి వచ్చి తమందరి మీద రాక్షస యుద్ధాగ్ని జ్వాలలు ప్రజ్వ లించడూ?

సుభద్ర వాళ్లింటి కెళ్ళేసరికి ఆ అమ్మాయి అన్నగారు అప్పుడే సైకిలెక్కి ఎక్కడికో వెళ్లి పోయేందుకు సిద్ధ మవుతున్నాడు.

తనకు తానయి పిలవడమా? మానడమా? ఆత్మాభి మానంతో హృదయం ముకుళంలా ముడుచుకు పోయింది. సంస్కార సంప్రదాయాలు పాత్రల్లో ప్రతిధ్వనుల్లా శబ్దించ సాగాయి. ఆకలి కేక వేసింది.

'ఏమండీ! అమ్మాయి జీతం ..'అని ఆగి పోయింది. పెదవులు తనకు తెలీకుండానే చిరునవ్వు పూత పెట్టాయి. ఏనాడూ పెదవి విప్పి ఎఱుగనిది—ఎక్కణ్నుంచో సిగ్గు తెరలు ముంచుకొచ్చాయి. వదన తామరసంలో ఆయన తీక్ష్ణమైన సూర్య కిరణాల్లాంటి చూపులు గుచ్చుకొంటూ ంటే...

తన నుదుటిమీద చెరిగి పోయిన కుంకుమ రేఖలను సూక్ష్మంగా ఊహిస్తున్నారేమో? తన



ఇంటికి

చిత్రం—పి. చంద్రమౌళి (వేములవాడ)

గులాబీ రంగు చెక్కిళ్లలో విషాదాల నీడ వెనుక ప్రతిబింబం కనుపించడం లేదని అన్వేషిస్తున్నారేమో? తన కంఠ సీమలో పచ్చని మంగళ మాత్రం జీవన గేయాలను నృత్యీకరించుకొని నర్తించడం లేదని విచారిస్తున్నారేమో?.... ఆ క్షణంలో గంభీరమైన దృక్కుల్లో వినిపించే భావ ప్రకంపనలను తన హృదయం రేఖీకరించుకొంటూంది.

ఆయన సీటు మీద నుంచి దిగి, జేబులో చేయి పెట్టి అయిదు రూపాయలు తీసి ఇచ్చేశాడు.

కృతజ్ఞతగా సుభద్ర నేత్రాలు క్షణ కాలం చలించాయి. మరివెనక్కు చూడకుండా ముందుకు గబ గబ అడుగులు పడుతున్నాయి. తనవెనకనుంచి ఆయన క్రొవ్వాడి చూపులు హృదయ ఫలకం మీద పదును పెట్టుకొని తన వీపును గుచ్చు

ఆ ఇంట్లో సిరి, చరణాలుమోపని పట్టేఇంటి పేరు మాత్రం మిగిలించి వెళ్లిపోయింది.

రాఘవయ్య తొందరగా ఇంట్లో అడుగు పెడుతూ, 'చూడమ్మాయ్! అమ్మదగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది..మందు నీళ్లుకూడా గొంతు దిగడం లేదట! ముక్కులోంచి గొట్టా లెక్కించి పోస్తున్నారట!... ఇంజక్షన్లనీ యిస్తున్నారట! ఏం జబ్బో, ఏం రోగమో? అతీగతీ అందకుండా ఉంది... అల్లుడు రాస్తున్నాడు'— అని ఉత్తరం చదివి వినిపించాడు.

సుభద్రకు ఉత్తరంగాని ఉత్తరంలోని అంశాలుగాని ఏవీ తలకెక్కక, 'మనీ ఆర్డర్లేం రాలేదా నాన్నా' అంది ఆత్రంగా.

రాఘవయ్య నీరసంగా గొంతెత్తాడు.

'ఏతే.. ఇంకా వంటకాలేదన్నమాట.'

'బియ్యం నిండుకొన్నాయి. ఇంటివాళ్లు ఇంకా జీతమివ్వలా?'

'ఇంటర్లిపాదీ ఈరోజు పస్తేనన్నమాట! చుట్టుపక్కల వాళ్లెవరూ అప్పివ్వరు. కొట్టు వాడు మరింత ఖండితం...'

'తమ్ముడి జీతం అడిగితేనో నాన్నా!'

'వద్దమ్మా! వద్దు! నెలాఖరయితేనేగాని గుమ్మంలో అడుగు పెట్టొద్దన్నాడు. అంత ఆత్మాభిమానం చంపుకొని నేవెళ్లలేను'— ముడతలు పడిన ఒడలు పరువు ప్రతిష్ఠల కోసం, మానాభిమానాలకోసం ఆవేశపడుతున్నది. బిక్కచచ్చి, చేతికంది వచ్చాడనే స్వార్థంతో చదువు మాన్పించి, తమ భుక్తి గడవడం కోసం ఆయుర్వేద నిలయంలో మందులు నూరడానికి పెట్టాడు. ఆ మందులు నూరడం కుర్రవాడికి ఒక పట్టాన పడక—ఒక్కోరోజు చేతులు మంట లంటాడు. మరో రోజు వళ్లు దురదలని వాపోతాడు. పుటాలుపెట్టేమందుల వల్ల కళ్లు పొగలుమారి పెగలు కక్కుతాడు. ఒక్కోనాడు ఏవో భేదులు నూరి వాంతులు చేసుకొంటాడు.

తల్లి దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరం క్రింద పడి నేలమీద పొర్లాడుతూంది. సుభద్ర ఉత్తరంతీసి పదే పదేచదివి,

'అమ్మా! ఈ సంసారసాగరంలో ఆవిర్భవించిన అమృతాన్ని కొడుకులూ కూతుళ్లకీ పంచి, హాలాహలాన్ని కంఠంలో ఇముడ్చుకొన్న మాతృమూర్తివి. అలాటిదీ కష్టకాలంలో— కొడుకులెవరూ ఆదుకోపోగా అల్లుడు ఆదుకొన్నాడు. అదే పదివేలు! నువ్వు రోగకూపం నుంచి బయటపడితే మాకదేచాలు'—అని మనస్సులో అనుకొంది.....

తనతల్లే ఉంటే ఈవిషమ సమస్య నెలా కడ తేర్చునో?... బళ్లోకి వెళ్లిన పిల్లలు అవు రావురుమంటూ వచ్చిపడతారు. తమ్ముడుకూడా గంపెడాశతో కడుపునింపుకోవడానికి వచ్చి వాల తాడు.

ఇంత నికృష్టమైన గడ్డురోజు మరి ఈ జీవితంలో చూడనేమో—అనిపిస్తాంది.

ఇక ఒక క్షణంకూడా నిలవడానికి మనస్కరించక తానే బయల్దేరింది, మనసులో గమ్యాన్ని నిర్దేశించుకొని—ఇరుగు పొరుగుల్ని అప్పడగ డానిక్కాదు! తమ క ప్పెవరూ పెట్టరని తెలుసు!

అడుక్కునే బిచ్చగాడు సందులో ఇంటి ముం దగుపించాడు. గిన్నె నిండా బియ్యం పొంగు వారుతున్నాయి. అయినా వాడి కింకా ఆశ చావ లేదు. మరిన్ని బియ్యం ప్రోపు చెయ్యాలనే స్వార్థం పెనుగులాడుతూంది.

సుభద్ర మనోవలయం చుట్టూ 'ఆశా పాశ మ దెంతయో నిడుపు, లే దంతంబు'....అన్న పద్యం గింగిరాలు తిరుగుతూంది.

కాలు సాగిన చోటికి చక చక అడుగులు పడుతున్నాయి. ఈ గడ్డు రోజు గొడ్డు సమస్య గొడ్డలితో పగలగొట్టడం కోసం .. తనకీయ వలసినవాళ్ల నుంచి వసూలు చేసుకోవడం కోసం... వాళ్లింటికి బయలు దేరింది. ఇందులో ఆక్షేపణే ముంది? సిగ్గు పడవలసిందేముంది?.. నెల నాళ్ల గొంతు చించు కుంటే అయిదు రూపాయి లిస్తారో లేదో?

సందు మలుపులో —ఎవరో పాపం! ఇద్దరు సానుభూతి పరులు... తన వైపు ఆసక్తిగా పరిశీలిస్తున్నట్టున్నారు. తన గురించి వాళ్ల కెందుకో ఆత్రం? . . వాళ్ల చేతుల్లో దొంతర్ల కొద్దీ పుస్తకాలు మూలుగుతున్నాయి.

వ్యక్తావ్యక్తంగా వాళ్ల ఆలాపనలు తన చెవుల్ని తాకి చెల్లాచెద రవుతున్నాయి.

'పాపం! మాజీ మాస్టరు రాఘవయ్య గారి కూతుర్రా! యన్ లేని యంగ్ విడో..వ్...'

'ఓహో! మన పక్క వీధి సందులో నల్ల తోలులా వ్రేలాడే కోటూ.. అయినా! .. ఎవరేనా పునర్వివాహం చేసుకొంటే బాగుండి పోను! పాపం! ఇంత చిన్న వయస్సులో.......'

సుభద్రకు వాళ్ల ఆకలి చూపులు వెన్నంటి వెన్నంటి తరుముతున్నట్టయింది. ఈ ఆకతాయి వాళ్లకు తనంటే ఎందుకంత మొసలి కన్నీళ్ల సానుభూతి? ... ఈ పని లేని మగ శ్రీరులంతా ఆషాఢ భూతుల్లా వెంట పడి, వెంట పడి చివరి కిన్ని దీవెనలు తలమీద కురిపించుకొంటారు!

'చిన్న వయస్సులో ... 'అన్న పదాల్లో భావాలు పూర్వాపరాల్ని పునర్విభజిస్తూ, తన గుండెల వెనక శోక వాహినులు పాయలు పాయలుగా చీల్చుకు ప్రవహించ సాగాయి.

పొడుగయిన తన నీడ తన పాదాల అడుగు జాడల్లో తడబడి కురచ నవుతూంది! తమ ఇంటి వంటి పెట్టుకు జీవించే జీవుల ఆకలి విట్టూర్పులకు—తన అడుగుల చప్పుడు తడ బడు తూన్నట్టుంది!

'పునర్వివాహమా? . . . ' ఇంకా నయం! పిత్రు దేవతా లోకమంతా తమ మీద కట్టు గట్టు కొని దండెత్తి రాదూ? తన మొగ మెరుగని మొదటి భర్త కిందికి దిగి వచ్చి తమందరి మీద రాక్షస యుద్ధాగ్ని జ్వాలలు ప్రజ్వ లించదూ?

సుభద్ర వాళ్లింటి కెళ్లేసరికి ఆ అమ్మాయి అన్నగారు అప్పుడే సైకిలెక్కి ఎక్కడికో వెళ్లి పోయేందుకు సిద్ధ మవుతున్నాడు.

తనకు తానయి పిలవడమా? మానడమా? ఆత్మాభి మానంతో హృదయం ముకుళంలా ముడుచుకు పోయింది. సంస్కార సంప్రదాయాలు పాత్రల్లో ప్రతిధ్వనుల్లా శబ్దించ సాగాయి. ఆకలి కేక వేసింది.

'ఏమండీ! అమ్మాయి జీతం ..'అని ఆగి పోయింది. పెదవులు తనకు తెలీకుండానే చిరునవ్వు పూత పెట్టాయి. ఏనాడూ పెదవి విప్పి ఎఱగనిది—ఎక్కణ్ణుంచో సిగ్గు తెరలు ముంచు కొచ్చాయి. వదన తామరసంలో ఆయన తీక్ష్ణమైన సూర్య కిరణాల్లాంటి చూపులు గుచ్చు కొంటూంటే...

తన నుదుటిమీద చెరిగి పోయిన కుంకుమ రేఖలను సూక్ష్మంగా ఊహిస్తున్నారేమో? తన



ఇంటికి

చిత్రం—పి. చంద్రమౌళి (వేములవాడ)

గులాబీ రంగు చెక్కిళ్లలో విషాదాల నీడ వెనుక ప్రతిబింబం కనుపించడం లేదని అన్వేషిస్తున్నారేమో? తన కంఠ సీమలో పచ్చని మంగళ సూత్రం జీవన గేయాలను నృత్యీకరించుకొని నర్తించడం లేదని విచారిస్తున్నారేమో?.... ఆ క్షణంలో గంభీరమైన దృక్కుల్లో వినిపించే భావ ప్రకంపనలను తన హృదయం రేఖీకరించు కొంటూంది.

ఆయన సీటు మీద నుంచి దిగి, జేబులో చేయి పెట్టి అయిదు రూపాయలు తీసి ఇచ్చేశాడు.

కృతజ్ఞతగా సుభద్ర నేత్రాలు క్షణ కాలం చలించాయి. మరివెనక్కు చూడకుండా ముందుకు గబ గబ అడుగులు పడుతున్నాయి. తనవెనకనుంచి ఆయన క్రొవ్వాడి చూపులు హృదయ ఫలకం మీద పదును పెట్టుకొని తన వీపును గుచ్చు

# పరాజితులు

కాని గుండెలోంచి దూసుకు పోతున్నట్టు ఏదో మధుర బాధ!...

విధుర రథ్య మీద పయనించే ఆయన జీవన శకటం ఒంటరిగా జంట లేక కుంటి నడకలు నడుస్తున్నది. అంత చిన్న వయస్సులో ఎంతటి మనో వ్యథ! ... ఆ విషాద యోగం ఆయన కను బొమ్మల ముడిలో విడి వడుతున్న ట్టుంది.... తొలి ప్రియురాలి స్మృతి రేఖలు గీసిన ఛాయాబింబాలు ఆయన నేత్ర లోకాల ప్రతి ఫలిస్తున్నట్టున్నాయి.

అల్లంత దూరం నడిచి వెళ్లి తిరిగి చూసే సరికి, అరుగుమీద నిలబడి చూస్తున్నారు, ఇంటి వాళ్లు తనవైపే! ఆయన సైకిల్‌కు జేరబడి, కలల మంట లారిపోతూన్న కనుల తో తనలో లోతులను అన్వేషించడానికి పుంఖాను పుంఖంగా గుంఫిస్తూన్న చూపుల తూపులు .. ఆ దృశ్యం తలంచుకొని సిగ్గులను పుక్కిలించాయి కనులు...

• • •

'ఏ వండీ, అమ్మ గారూ! ఈ కీర్తన ఆనంద భైరవిలో ఆలాపించ మంటున్నారేం? ... ఇది విషాద రాగం కదూ?' అంది తన విద్యార్థిని ముఖంలో వెల వెల బోతూ —

'నా జీవితమే విషాద రాగమై పోయింది... నా రాగాను రాగాలన్నీ విషాదంగానే పలుకుతాయి' అనుకొని కనులు తుడుచుకొని, హార్మోనియం మీద శ్రుతి వేసింది సుభద్ర. తన భావ ప్రకంప నలను గ్రహించిన ఆ వాద్యం, విషాద గీతికే నైవేద్యమై పోయినట్టు గళ మెత్తుతూంది!

'ఏ రోజు కారోజు గడవడం గగనమై పోతోంటే ..' సంసారం సంగతి జ్ఞప్తిలో సంక్ర మించి సుభద్ర కిక ఒక క్షణం కూడా పాఠం చెప్పడానికి మనస్కరించ లేదు.

'ఇవ్వాల్టికి పాఠం చాలు' ... అని లేచింది సుభద్ర.

'అమ్మాయీ! వారికి బదిలీ అయిపోయింది. ఇవాళో రేపో వెళిపోతోవున్నాం! అమ్మాయికిక సంగీత పాఠం చాలు...' అని చల్లగా అంటించింది ఆ యింటి ఇల్లాలు.

సుభద్రకు గుండెల్లో ఆకలి సల సల క్రాగి చ్రటంతో దేవిన ట్టయింది.

'వెంకిముందే జీతం పట్టుకెళ్లిపోయావు! జ్ఞాపకం లేదూ? ఇంకా నెలపూర్తి కాలేదు కూడా. మాకే బాకీ ఉంటావు ఒకటో, అరో...' ఇల్లాలు చెరిగిపోస్తూంది.

సుభద్ర మెట్లు దిగి వెళ్లిపోతూంటే తన పలచని పెదవులు, తుఫానులో ఒంటరిగా వణుకు తూన్న గులాబీ రేకుల్లా తపించిపోయాయి! అసలే కంటకంగా ఉన్న జీవితపథంలో—మరిన్ని ముళ్ల కంచెలు మిగిలినట్టయింది!

గబగబ అడుగులు పడుతూన్నాయి.

పదేపదే ఉతికి ఆరవేసి కట్టుకొంటూన్న తన చీరలో జవసత్వాలుడిగి, శరీరంలో వంపుల మధ్య మూర్ఛ పోతున్నాయి! తన దేహాన్నంటి పెట్టుకొని ఉన్న సందేహంలాంటి ఈ చీరకాక మరో చీర కొనుక్కోవలెననే కోర్కె కాస్తా మొగ్గలోనే త్రుంచివేసినట్టయింది ఆయింటి ఇల్లాలు.

పంచప్రాణాలవలె తనకున్నని ఐదు సంగీత పాఠాలు—అందులో ఒక ప్రాణం తీసివేస్తే సుభద్రకు శోషవచ్చినంత పనయింది. ఆయుర్వేద నిలయం తమ్ముడు తెచ్చే పది రూపాయలు ఎప్పుడో ఆఖరు.

ప్రతిరోజూ, తండ్రి ఎదురుచూసే దుర్ము హూర్తంలాంటి మనియార్డర్ల వారం, వర్జ్యం లేకుండా తప్పించుకు పోతుంటాయి. అందులో పోస్టుమాను కరుణించని ఒత్తి ప్రమాను.

అంతేగాక తండ్రి రాఘవయ్యకు అప్పు డప్పుడు కడుపులో ప్రేవుల్ని బిగించి నులిమివేసే విపరీతమైన కడుపునొప్పి భూతపిశాచంలా పట్టి పిండేస్తుంటే, భూకంపం వచ్చినట్టు నిలువలేక నిలువునా కూలిపోతాడు. అదే ఎక్కడయినా, ఏ దారిలోనయినా ఐతే... ఇంకేమైనా ఉందా?

తమ ఇంటి వైపుకు మళ్లే రోడ్డు మళుపు తిరుగుతూంటే—కొంచెం దూరంలో జనం గుంపులు గుంపులుగా తెంపులేకుండా విరగబడి చూస్తున్నారు. ఎవరా? ఏమిటా?...అని అనుకునే వాళ్ల మాటలనుంచి గ్రహించాలని ప్రయత్నిం చింది.

ఎవరో అభాగ్యుడు సొమ్మసిలి దారిలో పడి పోయాడట! స్పృహ తప్పిందట!... ముసలాయ నట!.... బజారులో జనం రోడ్డుమీద వచ్చే పోయే వాండ్లు... తనవైపు ఆకలిగా కొరకొర చూస్తున్నట్టుంది.... బజార్లో కొనవలసిన సామానుకొని, అడ్డు సందులోపడి ఇంటిగుమ్మం పైమెట్టు దగ్గర నిలబడి తలుపు తెరిచిందో లేదో—తనను తరుముకొంటూ వచ్చిన రిక్షా గుమ్మంముందు నిలబడింది.

ఆ రిక్షాలో మనిషి!

'నాన్నా' అని కెవ్వున కేకవేసింది సుభద్ర, 'ఇంటి దగ్గరే ఉండమంటే బయటికెళ్లావా?'— అని.

ఇద్దరు మనుషులు సాయంపట్టి లోపలికి తీసుకొచ్చారు.

'అదేమిటమ్మా! జబ్బు మనిషిని, అలావీధిలో తిరగనిస్తే ఎలా? ఎటునుంచి ఎటు రానో?... ముసలి ప్రాణం మహ గట్టిది గనక సరిపోయింది. లేకపోతే.... ఎక్కడికీ కదలనివ్వకు. మంచి మంది ప్పించండి!... ఏదో ఎరిగున్న వాడనీ— పిల్లలు గల వాడనీ—తీసుకొచ్చి పడేశాం! లేకపోతే ఎవడి క్కావాలి చెప్పండి ఈ రోజుల్లో!... ఆఖరికి మీద మంచి లారీ ఎక్కి వెళ్లిపోయినా 'అపీలు' లేని లోకం! రిక్షావాడికి డబ్బు లిచ్చెయ్యండి!'—అని వెళ్లిపోయారు.

సుభద్ర వాళ్లు పోయిన దారినేచూస్తూ కృతజ్ఞతగా నిట్టూర్చింది.

రాఘవయ్య పెదవులేదో వాడిన పూ రేకల్లా చలిస్తున్నాయి. శరీరమంతా చెమట పడుతూంది. నిస్పృహగా పడిఉన్నాడు. ప్రక్కన కూర్చుని పైట చెంగుతో విసురుతూంటే, 'నే నున్నాను నన్ను చూడు'—అన్నట్టు కోటుజేబులోంచి తొంగి చూస్తూంది ఓ ఉత్తరం... చదవడానికి పైకి తీసింది....

'చిరంజీవి చంద్రం,

నేను నిన్ను దేవురిస్తున్నానని, బతిమాలు తున్నానని అనుకోకు! నాకు త్వరలో చచ్చిపోతా ననే భయం లేదుగాని, ఈ ప్రేవులు నవిలే కడుపునొప్పి బాధ దుర్భరంగా ఉన్నది. మాటి మా టి కీ నీ జీవితంలో, కలుగజేసు కొనడం సుతరామూ ఇష్టంలేదు నాకు. నీకూ బండెడు సంసారం అప్పగించాడు దేవుడు. నా కొడుకులు ప్రయోజకులై వారి మీదనే బ్రతుకుతున్నాననే లోకానికి పదేపదే భ్రమ కొల్పనీయి. నేను కూడా అలాగే ప్రచారంచేసు కుంటున్నా నిక్కడ. రోజూ మీ దగ్గర్నుంచి మని యార్డర్లకోసం ఎదురుచూస్తూనేఉన్నా...పాపం! ముక్కు పచ్చలారని పసిబిడ్డ సుభద్ర. జీవిత మంటే అర్థంకాక ముందే దాని బతుకు వ్యర్థ మైపోయింది. ఇప్పట్లో దాని చేతుల మీదుగా సంసారం కడతేరుతోన్నదంటే... మగవాళ్లమైన మనందరికీ ఎంతసిగ్గు? ఎంత సిగ్గు?.. చిన్నప్పు డెపుడో పోయిన భర్తతో నిమిత్తం లేకుండా దానికి పునర్వివాహం చేయాలనుకున్నాను. దాని మనువు సంస్కరిద్దామనుకొన్నాను. కాని, విధి దాన్ని మా స్వార్థానికి వినియోగించుకొనేలా చేసింది. పచ్చని సంసారంలో పకపక లాడుతూ మూడుపూలారుకాయలుగా ఉండి, సౌఖ్యాలను భవించాల్సిన అది—లోపల్లోపలే క్రుళ్లి క్రుళ్లి కునారిల్లిపోతూంది. అది పత్తి అమాయకురాలు. ఇక మీ అమ్మ సంగతి... వంశ వృక్షానికి కొమ్మ ల్లాంటి కొండంత కొడుకులు మీరుండగా, దాని జబ్బు నయం చేయించుకోవడంకోసం, కూతు



సంధ్యాసమయం

చిత్రం—ప్రకాష్ (అనకాపల్లి)

ళ్లని, వాళ్ల భర్తల్నీ ఆశ్రయించాల్సి వచ్చిన కర్మ, పట్టింది దానికి. దాని గొంతులో మంచినీళ్లు కూడా దిగడం లేదుట! ఒకసారి విశాఖవెళ్లి చూసిరా! మా తల్లిని!

తల్లీ, తండ్రీ అని మే మిక్కడున్నామనికొంత యినా నీకు జ్ఞప్తిలో ఉంటే భగవంతుడు నిన్ను మెచ్చుతాడు. నీకూ నీ బిడ్డలకూ ఆయురారోగ్యైశ్వర్యాల్ని ప్రసాదిస్తాడు. నీకు బహు పుణ్యం ఉంటుంది. నీ సంసారం కలకలలాడుతూ ఉంటుంది.

ఎన్నో ఉత్తరాలు నీకు వ్రాసిఉన్నా వాటికి వేటికీ జవాబు లేదు! దానిక్కారణం కొంతమా పెద్ద కోడళ్లే ఉంటుంది! ఈ ఉత్తరం నీకు చేరి తప్పకుండాచదువుకొంటా వనే అనుకొంటా! ఇంత చదువు చెప్పించి, మిమ్మల్ని ఇంటివాళ్లని చేసి, ఉద్యోగస్థుల్ని చేసింది మా ఋణం తీర్చుకొనేందుకువా? కాదా?... అనే అనుమానం నా కప్పుడప్పుడు కలుగుతూంటుంది.' ఇంత ఉత్తరంలో ఉపోద్ఘాతంలో అంతర్యం—'నా చిన్ననాటి స్నేహితుడు డాక్టరొకాయన నా కడుపు నొప్పికి మాత్రలు వ్రాసిచ్చాడు. ఒక్క ఐదు రూపాయలు పంపావో ఆ మాత్రలు కొనుక్కొని నేను కొంటాను. నా కింకా చచ్చిపోతాననే భయంలేదు. ఐదు రూపాయలు పంపావో నీ ఋణం తీర్చుకో లేము...'

సుభద్ర ఉత్తరం చదువుకొని నిశ్చేతనమైంది. శిలావిగ్రహం మంచి కనులు కన్నీటి కాల్వలైనట్లుగా జాలువారాయి.

'నాన్నా! ఎంతపనిచేశావు నాన్నా!' అని చెప్పని దుఃఖాశ్రువులతో తండ్రి దేహాన్ని మేల్కొల్పుతూ, గుండెలమీద వ్రాలిపోయింది.

స్పృహనుంచి తప్పించుకొని,సుభద్ర వాత్సల్య స్పర్శకు కళ్లు తెరిచి చూచాడు రాఘవయ్య.

'నాన్నా! మనెక్కడికీ వెళ్లొద్దో అంటే, ఎందుకు వెళ్లావు? నే నెక్కడికీ వెళ్లను. ఇక్కడే ఉంటాను. ఈ సంసారం ఎలా గడువదో నేను చూస్తాను. ఈ బరువంతా నేనే మోస్తాను'—అని సుభద్ర బావురుమంది. తల్లి తన కళ్లలో మిలమిల మెరిసింది.

వడలిపోయిన వణుకుతూన్న చేతులతో రాఘవయ్య కన్నీళ్లు తుడిచాడు.

'వెళ్లను తల్లీ! వెళ్లను. నిన్ను విడిచి నే నెక్కడికీ వెళ్లను. సుఖశాంతుల్లేని బ్రతుకులు మన కోసమే వదిలి వెళ్లిపోతారు ధనికులు...దరిద్రం, కష్టాలు, పాపం! మనల్నాశ్రయించుకొనే పడుంటాయి! లేకపోతే వాటి కెవరు విలువ నీడ నిస్తారు?'-అని జేబులో ఉత్తరం సుభద్ర చూడకుండా లోపలికి కుక్కుకున్నాడు. మంచంమీద మంచి లేచాడు. మంచంలో కంతలో ఎక్కడో ఎముక ఇరుక్కున్నట్లు విలవిల లాడాడు. సుభద్ర లేవదీసి కూర్చో పెట్టింది.

అరగంటలో వంటా అదీ సిద్ధంచేసి రాఘవయ్యకు నాలుగు మెతుకులు దగ్గరుండి తినిపించింది. ఇంతలో—తమ్ముడూ, బడినుంచి పిల్లలూ బిలబిలలాడుతూ వచ్చేశారు. అందర్నీ లాలించి, పాలించి,వాళ్ల బాల్య వాంఛలను ఉత్తుత్తి మాటలతో తీరుస్తూ ఊరడించింది. తమ్ముడు ఆయుర్వేద నిలయానికి, పిల్లలు బడికీ వెళ్లి పోయారు.

సూర్యమండలం చండ్ర నిప్పులు చెరిగి పోస్తున్నది మధ్యాహ్నం గంటలు కొట్టి— సుభద్ర అన్నం వడ్డించుకుంటూంటే, 'చెల్లీ! అన్నం పెట్టు'—అంటూ సుడిగాలిలా వచ్చి పడ్డాడు అకతాయి అన్నగారు! ఎక్కణ్ణుంచి ఎప్పు డూడిపడతాడో దేగలా వాలుతాడు.

సుభద్ర నిశ్చేష్ట అయింది.

తండ్రి బయటినుంచి, ఏదో గొణుగుతున్నాడు.

వడ్డించిన విస్తరి ముందు కూర్చుని, భోజనం చేశాడు అన్నగారు.

సుభద్ర కళ్లవెంట నీళ్లు తిరిగాయి.

'ఏరా! అన్నయ్యా! నాన్న ఆరోగ్యం బాగుండ లేదు. అమ్మ విశాఖపట్నం ఆసుపత్రిలో ఉంది. నువ్వుచూస్తే ఇంటి గొడవలు పట్టించుకోవు! నెలకి నువ్వో పది రూపాయలైనా...' అని చెవి ముందు శంఖం ఊదుతూంది. కాని, అతను, మాసిన గెడ్డంతో, మాసిన చొక్కాతో, చీదరించుకొని, ఊకొట్టి, వచ్చిన తుపాను గాలిలా మళ్లీ పోయాడు!

సుభద్ర ఆకలితో, కడుపు మంటతో కళ్లలో బాష్పాలు ఆవిరయి పోయాయి. గిన్నెలో పిడికెడు మెతుకులు కూడా మిగల్లేదు. ఐనా, ఏదో అందరికీ పెట్టాననే ఆత్మ సంతృప్తి! ఆ తృప్తితోనే ఇన్ని మంచి నీళ్లు త్రాగి, జఠరాగ్ని చల్లార్చుకొంది!

డాక్టరిచ్చిన చీటీప్రకారం తన దగ్గర మిగిలిన డబ్బులతో మాత్రలు తెప్పించి, 'నాన్నా! ఇవి వేసుకో! నీ బాధ తగ్గుతుంది'—అని ఇచ్చింది.

'ఎక్కడివి?' అన్నట్టు ఆశ్చర్యంగా కళ్లెగర వేశాడు.

'పిడుగులా వచ్చాడు వాడు అప్రయోజకుడు. నీకు నాలుగు మెతుకులు మిగలనిచ్చాడో లేదో?—శనిలా దాపురించాడు'—అని తిట్టిపోశాడు. కళ్లలో నెత్తురు గూడుకట్టి కరుగుతూన్నట్టుంది!...

సుభద్ర ఒక మూలగా గోనె పరచుకొని పడుకొంది. చీర కొనుక్కోవాలని పోగుచేసుకొంటూన్నడబ్బు ఎక్కడిదక్కడ కరిగిపోతూంది!మనసు మాత్రం రకరకాల రంగు రంగుల చీరలన్నీ మడత పెట్టుకొంటూంది!

కళ్లలో ఏవో ఆరని పగటి కలలు మంటలు రగులుతున్నాయి.

నాలుగు సంగీతం పాఠాలు పూర్తి చేసుకొని సాయంత్రం ఇంటి ముఖం పట్టి వస్తూంటే... తండ్రి ఏదో కిళ్లీ దుకాణం దగ్గర నిలబడి వాగుతున్నాడు.

'ఔనయ్యా! నీ బాకీ ఎంత పెరిగినా సరే! నయాపైసలో సహా తీర్చి పారేస్తా... మని అర్డరు రానీ...'

ఆ సంభాషణలోని అంతర్యం వ్యక్తావ్యక్తంగా వినిపిస్తూంది.


'ఎంత సేవజేసేనయ్యా ప్రభుత్వానికీ ప్రజలకీ—బడిపిల్లల్ని నాకన్న బిడ్డల్లా చూసుకొన్నాను. నా దగ్గర చదువుకొన్న వాళ్లు పెద్ద పెద్ద ఆఫీసర్లయి కూచున్నారు. ఐతే ఏం లాభం?'..

'అది కాదండీ! పంతులుగారూ! మీ కొడుకులు పెద్ద పెద్ద ఉద్యోగాల్లో ఉన్నారు కదా? ఏమీ పంపరూ?'

'పంపకపోతే, ఎలా సాగుతుందయ్యా గంపెడు సంసారం?... పిల్లల చదువులూ, సంధ్యలూ, రోగాలూ, రొచ్చులూ...అన్నింటికీ ఎక్కణ్ణుంచి వస్తుందయ్యా సొమ్ము'... తండ్రి బజారంతా వినిపించేలా గొంతు చించుకొంటున్నాడు. సుభద్రకు చెవులు గింగుర్లెత్తాయి.

'నాన్నా! ఆఖరికి నీ కెంత ఖర్మం పట్టింది! చెట్టంత కొడుకులుండీ,విశ్వమంతసంసారముండీ, బోలెడంత పలుకుబడి ఉండీ ఆఖరికి గుడ్డి గవ్వ విలువ చేయలేకపోతున్నావంటే ఏమనుకోవాలి?—నలుగురి నోళ్లలో నలిగి నానిపోతున్నావంటే, దీని కెవరు కర్తలు?... సుభద్ర తను వేసుకొనే ప్రశ్నలకు సమాధానాలు దొరక్క మెదళ్లో నరాలు ముళ్లు పడుతున్నాయి!

భగభగ ప్రజ్వలించే సంధ్యమీద నీరు చిలకరించినప్పుడు ఉప్పుతిల్లిన చప్పుడు... దిక్కు[illegible]



విశ్రాంతి ఫోటో—ఎ. ఎల్. శంకరరావు (సికిందరాబాదు)

చుట్టూ కమ్ముకొంటూన్న పొగలాంటి చీకటి...

సుభద్ర కోమటి కొట్టు దగ్గర ఒక అణా కిరసనాయిలు కొని, చీకటిలో మునిగిపోతూన్న ఇంటిని వెలుగులో పైకి తేలించింది దీపం వెలిగించి. ఆ వెలుతురు మేఘాల మాటు వెన్నెల్లా పలచ పలచని నీడలను ప్రసరిస్తూంది.

అన్నంవండి పిల్లలూ, తండ్రీ, తనూ తినేసరికి రాత్రి తొమ్మిది గంటల వేళ అయింది.

చిన్న దీపం ముందు కూర్చొని రాఘవయ్య సన్నని వెలుతురులో తూపుల్లాంటి చూపులతో శూన్యమైన కళ్లతో భగవద్గీతలోని అక్షరాలను అన్వేషిస్తున్నాడు.

'వందే గురుపద ద్వంద్వం
అవాఙ్మనస గోచరమ్
రక్తశుక్లప్రభామిశ్రం
అతర్క్యం...'

కునికిపాట్లు పడుతూ అలా మంచంమీద వాలిపోయాడు తండ్రి.

పిల్లలు —ఎలాంటి బాదరబందీ లేకుండా విశ్రాంతిగా నేలతల్లి కౌగిలిలో నిద్ర పోతున్నారు.

నిద్రపట్టందొక సుభద్రకే.

గగన మధ్యంలో ఉదయించిన చంద్రుడు వెన్నెల నవ్వులను ఇంటి వెనక ఆవరణలో ఒలక బోస్తున్నాడు. సన్నజాజిపూల పందిరి మీద పూలు కుసుమించి రాలిపోతున్నాయి. ఇంకా వంది వర్ధనాలు, నిత్యమల్లిపూలు... తన తలలో తురుముకోనిదిలోకం శాపం-గుర్తుకునస్తూంది! వెన్నెల్లో కలిసిన మత్తెక్కించే పరిమళాలు ఏ దూర తీరాలకో సందేశం మోసుకుపోతున్నాయి!...

ఇంటి వెనక ఆవరణలో—చల్లని వాయువులతో ప్రాణాలునింపుకొంటూన్న హృదయంమంచి, మాధురులు దూసుకుంటున్నాయి.

పలచని ఉలిపిరి పొరలు కప్పుకొన్న అభిసారికలా వెన్నెల—

ఇంటి ఆవరణ దాటుకొని, మొండి గోడను దాటి— కనిపిస్తూన్న బాటమీద, మానవుల ముసుగుల్లో నీడలు తిరుగాడుతున్నాయి.

సుభద్ర అందని ఆకాశాన్ని, అందాల ప్రకృతి సౌందర్యాన్ని, వెన్నెల్లో జలకమాడే మేఘ కన్యలను తన ఊహల కందకపోయినా చూసి తన్మయత్వం చెంది నింగివైపు నిరవగళ మెత్తింది!

సందులో బాటమీద, మ్యునిసిపల్ లాంతరు క్రీనీడలో తనకుపరిచితమైన అడుగుల చప్పుడు... ఎక్కడో విన్నట్టుంది. రోజూ వింటూన్నట్టుంది! ఆ అడుగుల చప్పుడు ఇంత రాత్రివేళ—ఆ సందు వీధిలో వినిపించాల్సిన అవసరమేమిటో? ఆ వ్యక్తి ముఖం మీద వెలుతురు నీడ స్పష్టాస్పష్టంగా పడి మేలుకొంది. పొరుదిరిగి చూస్తే, ఆ ముఖ బింబం తన మనోదర్పణం మీద ప్రతిబింబించింది!

నమ్మలేకపోయింది తను... ఎంత జుగుప్సా వహమైన ఆశ్చర్యకరమైన నిజం!...

ఒక్కసారి తన ఇంటివైపు చూసినట్టు చూసి, అడుగులు తడబడుతూ గబగబ నడిచి

# పరాజితులు

నట్టు నడిచాడు.

ప్రశాంతమైన వెన్నెల త్రాగుతూన్న మాతిలోని నీటిలోని ఏదో కూనమందూకం గుభిల్లున దూకింది. సుభద్ర కళ్ళు పైకి తేలించి, మనసు రెక్కలు తొడుక్కొని పైకి ఎగిరి పోతూంటే, నిక్కి నిక్కి చూసింది, ఆ అడుగు లెక్కడికి దారితీస్తున్నాయోనని!...

కీచురాయి 'గీ' పెడుతూంది చెవుల్లో... వేప చెట్టు మీద కాకి గూడులో కోకిల కూసి నట్టుంది!

తార అభిసారికలా చంద్రుణ్ణి వలపు పిలుపుల నయ్యారాలు పోతున్నట్టుంది!...

ఆ పాదాల చప్పుడు సందుకల్లంత దూరాన ఏకాంత వాసానికి ఆహ్వానిస్తూన్న ప్రేమతిలకం— ఇంట్లోకి అంతమైంది.

ఆఖరికి ఎలాంటి దృశ్యం చూసింది తను?

ఇది నమ్మదగిందేనా? అని అనుమానం, అధి మానాన్ని పట్టి పీడిస్తున్నది.

లోకంలో ఎవర్ని నమ్మాలి? ఎవర్నీ నమ్మ రాదనే దుష్కర పరిస్థితి ఏర్పడింది!... అయ నెంతో మంచివారనే అభిప్రాయం పునాదులతో సహా ఏర్పడిన ఈకట్టడం...ఈదుర్ముహూర్తంలో కూలిపోవాల్సిందేనా?...

ఆ వ్యక్తిని గురించిన ఆలోచనలు పక్కకు నెట్టివేయాలని పదే పదే ప్రయత్నించింది. ఆయన్ను గురించిన బాధ తన కెందుకు?...

తన ఇల్లూ, తనలోకం సంగతి తనకు చాలు... తన తండ్రి వార్ధక్యంలో విశ్వసించి, విశ్వసించడానికి వీల్లేకుండా కొడుకులు తండ్రికి అక్కర రాకుండా రెక్కలు వచ్చిన పక్షులై, ఏ కొమ్మల మీదనో గూళ్ళు కట్టుకోవడానికి వెళ్లి పోయారు.

అప్పుడప్పుడు ఎగిరి వచ్చి, 'మాతోవుండ కూడదు నాన్నా! ఎందుకొచ్చిన ఖర్మం?' అని వెళ్లిపోతారు. ఆ నాలుగు మాటలూ లోకానికి



సెంట్రల్ స్టేషన్ (మద్రాసు)
ఫోటో—ఆర్. జానకిరామ్
(హైదరాబాదు-20)

తృప్తికోసం!... జీవితంలో సత్యాన్ని నటించడం కోసం...

'ఎలా రామరా అబ్బాయిలూ! ఈ బోలెడంత దరిద్రసంసారాన్ని వదిలి.. వాళ్ళు దిక్కులేని పక్షులై చెట్టుకూ పుట్టకూ కాకుండా పోతారు. మీ దారిన మీరు బ్రతకండి, పొండి! అదే నాకు పదివేలు...' అని చల్లగా కొడుకులను సాగనంపు తాడు. తండ్రి అన్నదే చాలని వాళ్ళు, తను తల్లి చేత ఇతఃపూర్వం పెట్టుకున్న ఊరగాయలూ నవ్వుళ్లూ జాడీల్లో పెట్టించుకొని వెళ్లిపో తారు!

వాళ్లున్న నాలుగు రోజులూ దరిద్రానికి బాధలేకుండా అపూర్వంగా నటిస్తారు! ఎవరిడబ్బు అయితేనేం?... చెత్తాచెదారాన్ని ఒక మూలకు ప్రోవు పెడతారు. వాళ్ళు కాస్త వెళ్లిపోగానే ఆ చెత్తంతా ఇల్లంతా విరజిమ్మ బడుతుంది!

దుస్తరమైన నిష్ఫురానికి లొంగిపోయి ప్రాధేయపడుతూ, యాచిస్తూ, 'నీఋణంతీర్చు కోలేను నాయనా!' అని ఉత్తరాలు వ్రాస్తుం టాడు తండ్రి. వాటికి కనీసం జవాబులేనా రావు!...

వాళ్ళ వచ్చినపుడు తన అసమర్థతా, అప్ర యోజకతా భయటపడ్డాని కిష్టపడడు. ఎక్కడ గౌరవ ప్రతిష్ఠలకు భంగకరమో అని మనసొప్పక జీవితాన్ని నటిస్తాడు!

ఇదీ ముసలాయన పరిస్థితి!...

సుభద్ర తన జీవన సౌఖ్యాన్ని మాధుర్యాలను సౌభాగ్యాన్ని త్యాగంచేసి, ఇంటినట్టునే ఈ మురికిలో ఈదులాడ్డమా? లేక సీతాకోక చిలుకలా రెక్కలు విప్పుకొని, ఎగిరిపోవడమా?...

అంచులు పగిలిన మాతి పళ్లెం పగుళ్ల మధ్య పాదం పొరాకుగా నలిగి 'అబ్బ' అని మూలిగింది సుభద్ర.

కాళ్ళు లాక్కుని, వెన్నెలతో నిండిపోతున్న మాతిలోకి తొంగి చూసింది.

మాతిలో సవరెక్కిన నీరు—కాచిన కషా యంలా చంద్రికాపూరాన్ని కలబోసికొంటూ, నక్షత్రలోకాన్ని ఖనిజాలను ప్రతిబింబించుకొని కరగించుకొంటూ, తరంగవలయాలు సృష్టించు కొంటూంది!...

తనంతరాత్రివేళ — ఒంటరిగా ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్టు నిలబడి ఉండడం— మాత్రిపక్క నిషాదాలనీడలా నరచుక్కొనిఉండడం? —తన్నా స్థితిలోచూసి ఎవరేనా ఏమనుకొంటారు.

తనలో తనకే ముకుళం వంటి పెదవులు విరిసి నవ్వు వచ్చింది.

తన గదిలోకి వెళ్లి ప్రక్కమీద వాలిపోయింది. తండ్రి కలత నిద్దరలో ఏదో కలవరిస్తున్నాడు.

ప్రేమ తిలకం ఇంట్లోకి ప్రవహిస్తూన్న అడుగుల చప్పుడు... అతన్ని గురించి తన కెందుకు ఆలోచన? ఎవ రెలా పతనమైపోతే తన కేం?

(సశేషం)



# పరాజితులు

## రమణశ్రీ

### జరిగిన కథ

*రిటైరయిన ఉపాధ్యాయుడు రాఘవయ్యకి కొడుకుల ఆసరా లేదు. భార్య ఆస్పత్రిలో ఉంది. చిన్న పిల్లలకు పోషణలేదు. ఆ యింటికి రాఘవయ్య కుమార్తె వితంతువు సుభద్రే దిక్కు. సంగీతం చెప్పి సంపాదిస్తూంది. ఒక రాత్రి తనకు పరిచితమైన అడుగుల చప్పుడు విన్నది...*

---

(క్రిందటి సంచిక తరువాయి)

'అమ్మలూ! మీ అన్నయ్యగారి పేరేమిటి?' అని అడిగింది సుభద్ర ఇంతక్రితం రాత్రి చూచిన దృశ్యాన్ని అవలోకన చేసుకుంటూ.

హార్మోనియం మీద ఆ అమ్మాయి పలికిస్తున్న 'సరిగమలు' హృదయవీణ మీద పలుకుతున్నాయి.

'ఎందుకండీ?... నాగార్జునరావండీ!' అని, ఆ అమ్మాయి మళ్లీ పాఠంలో లీనమైపోయింది.

ఆ రోజు సుభద్ర గొంతు బంగారు తీగలా సాగింది. పాత సంగీతంపాఠాలన్నీ సింహావలోకనం చేస్తూ, చక్కని త్యాగరాయకీర్తన, 'శాంతములేక సౌఖ్యము లేదు'.... అన్నది పాఠం చెప్పింది.

సుభద్రలో నూతనోత్సాహం పుంజుకొని, ఆ నందంగా గళమెత్తి ఆలాపిస్తూంటే, నాగార్జున రావు ప్రక్కగదిలోనుంచి అంతా తన మనస్సు పుటల మీద అచ్చువేసుకొంటున్నాడు.

'ఇవ్వాళేదో మీ సంగీతమ్మగారు మంచి ఉత్సాహంగా పాఠం బాగా చెప్పేస్తున్నారేం?— నాకూ్కడా నేర్చుకోవాలనుంది'—అంటూ నాగార్జునరావు బయటపడ్డాడు.

అమ్మలు చిరునవ్వు నవ్వింది.

సుభద్ర ఆకాంక్షగా నవ్వుతూ, లజ్జాభరితంగా చూసింది, 'మీ మగవారి రహస్యం నాకు తెలిసిపోయింది లెండి' అన్నట్టు.

కొన్ని క్షణాలు మూగ సంభాషణ మౌనంగా సాగిపోయింది. ఆ మౌన వాచాలత్వం విలువ ఏ మహర్షి నిక్షేపించ గలడు?...

సుభద్ర లేచి, మెట్లుదిగి వెళ్లిపోతూంటే, తనవైపు నాగార్జున రావు పరిశీలనగా చూచి, ఆవేదనపడుతున్నట్టు అనిపించింది.

తనగురించి అన్న మాటలు తన ప్రోడైన ఎడదలో నవోన్మేషమైన ఉత్సాహాన్ని నింపి, క్రొత్త ఆశలు చివురింపిస్తున్నట్టున్నాయి.

మగవాని కున్న స్వేచ్ఛను వినియోగించుకొని, ఆయన పునర్వివాహం చేసుకొని సుఖించవచ్చునే? కాని అపమార్గంలో పడిన ఆ విధురుడు క్షంతవ్యుడా?...

తెల్లవారుఝామున నిద్రలేచి వాకిలి ఊడుస్తున్నప్పుడు అతనే, ఆ నాగార్జునరావే పిల్లిలా అడుగులు చప్పుడు గాకుండా, భయపడుతూన్న చిన్నపిల్లవాడిలా తప్పించుకొని నంగినంగిగా వెళ్లిపోయాడు. బహిరంగంగా చేసే ఈ కార్యానికి, ఎవరో చూసి, ఏదో అనుకుంటారనే భయమెందు కీ మానవుడికి?

తనకు లభించకపోయే రసానందమయమైన సుఖ భోగాలు ఎడారిలో ఎండమావులు!

జడ జీవితంలో చైతన్యం వచ్చినంత సంతోషం మనస్సులో మార్పుల తొలకరి కురిసినపుడు!...


అవి భరింపరాని ఊహాప్రపంచాలకూ వాస్తవిక లోకాలకూ సేతువులుకట్టుకొంటూ, అవి మరొకళ్లకు పనికిరాకుండా కూల్చుకుంటూ, క్షణక్షణం మురిపిస్తూ మరపిస్తూ ఇంద్రజాలం సృష్టిస్తుంది భావన.

ఇంటిలో అడుగుపెట్టగానే రాఘవయ్య ఎదురు వచ్చి, 'అమ్మ కింకా తగ్గలేదుటమ్మా! రోజుకీ రిక్షాలకీ బస్సులకీ రెండు మూడు రూపాయలు ఖర్చయిపోతున్నాయిట! మీ బావ రాస్తున్నాడు. సంపాదించే చెట్టంత కొడుకులుండీ దానిపాట్లు దేవుడి కెరుక... చేసుకున్న వారికి చేసుకున్నంత మహాదేవ... కడుపు చించుకొంటే కాళ్లమీద పడుతుంది. చిన్నపుడుకంటికి రెప్పలా కాపాడిన తల్లని వాళ్లకి సుంతయినా విశ్వాస ముందా?... డబ్బు పంపితే పంపారు లేకపోతే మీరు నా కొడుకులు కారని ఖచ్చితంగా రాసిపారేస్తాను. పీడా విరగడయి పోతుంది'— అన్నాడు. ఆవేశంతో కోపతాపంతో మాటలు వణికాయి.

తండ్రి ఆవేశాన్ని తన పెదవుల మధ్య నొక్కిపట్టుకోలేక, 'వద్దునాన్నా! వద్దు! అన్నయ్యల్ని గురించి అలా మాట్లాడ వద్దు. మన మెలాగో తంటాలు పడి డబ్బు పంపిద్దాం. మన పాత పందిరి మంచం ఎలాగో ఒకలా తెగనమ్మి పారేసి, ఆ డబ్బు అమ్మకు పంపించేదాం' — అంది ధైర్యంగా.

'నీ యిష్టం'—అని రాఘవయ్య మరి మాటాడలేదు. నేడెలాగో గడిస్తే, మరి రేపెలాగో?— అన్నసమస్యకు చోటియ్యకుండా సుభద్రసంసారం నడుపుకొస్తూంది.

తల్లిని, విశాఖపట్నం సాగనంపేటపుడు— 'అమ్మాయి సుభద్ర ఉంది. మాకేం ఫర్వాలేదు. ఎలాగో గడుసుగా సంసారం గడుపుకొస్తుంది. నీ ఆరోగ్యం బాగుండాలి...' అని విశాఖపట్నం పెద్దల్లుడి దగ్గరికి సాగనంపాడు. ఆయన మంచి చేతనో, మొహమాటం వల్లనో లేక తన అక్కగారి ప్రోద్బలంచేతనో ఒప్పుకొని, అత్తగారికి




# పెద్దకథ

సేవచేసే భాగ్యానికి నోచుకొన్నాడు.

ఇక అన్నయ్యలు 'అమ్మయ్య! ఈ బరువు మన నెత్తిమీద పడలేదు కదా!' అనుకొని, భుజాలు దులుపుకొన్నారు. మరి చూడబోతే, పెద్ద పెద్ద ఉద్యోగాల్లో సంపాదనా పరులై గౌరవ ప్రతిష్ఠల్లో ఉన్నారు.

తర్వాత ఒకరోజు సుభద్ర కంట మరో ఉత్తరం పడింది—

'అబ్బాయీ, సుబ్బారావూ,

నీవు చిన్నవాడివి, బుద్ధి మంతుడివీ అను కొన్నాను. నేను వ్రాసిన ఉత్తరానికి జవాబే రాలేదు. అమ్మ రోగంతో తన కూతురు భర్త దగ్గర ఆశ్రయం పొందిందంటే, మీకు సిగ్గు వేయడం లేదా? కన్నతల్లి పరాయి పంచన దిక్కుమాలి ఉంటే, మీకు నామర్దాగా లేదా? మాతృమూర్తికి కష్టకాలంలో సేవ చేసుకునే భాగ్యం మీలాంటి పుణ్యాత్ములకి కలగదు. ఆవిడ మందులకీ మాకులకీ డబ్బు కావాలి! వెంటనే ఇరవై రూపాయలు పంపితే పంపావు.... లేకపోతే.... ఇక్కడ సుభద్ర ఒట్టి ఆడదిగా నమ్మా నా బిడ్డల్ని పోషిస్తుందంటే, మీకంటే వేయిరెట్లు నయం...'—

చివరి వరకూ ఉత్తరం ఈ ధోరణిలోనే కొనసాగడంతో సుభద్ర క్షోభిస్తూ, తండ్రి జేబులో పెట్టేసింది. రాఘవయ్య ఎవరో వడ్రంగి కార్ఖానావాణ్ణి తీసుకొచ్చి మంచాన్ని బేరానికి పెట్టాడు. చాలా తక్కువలోనేపోయింది, పలభై రూపాయలకు!

రాఘవయ్య ఇంట్లోంచి మంచం వెళ్లిపో తూంటే మనోవేదన పడుతూ, 'రంగూన్‌టేకు తల్లీ! మీ అమ్మ పారె తెచ్చుకుంది ఈ మంచాన్ని. తన భవిష్యత్తు సంతానంకోసం ఎన్నో రంగు రంగుల కలలు కంది... చివరికి ఈ నాటికి, దాని అంతెరగని రోగానికే ఆహుతయి పోయింది'—అని కన్నీళ్లు తుడుచు కున్నాడు తుండు గుడ్డతో—

మానవుల జీవితం సగం రాత్రి సగం పగలూ ఐతే—ఈ అర్ధ జీవితం మంచం మీద నిద్రలో స్వప్నాలు కనడానికే వినియోగమై పోతుంది!

దిన దినమూ, కన్న కొడుకుల దగ్గర్నుంచి, ఎదురు తెన్నులు చూసిచూసి అలసిపోయాడు. జీవితం మీద అనురక్తి విరక్తిగా మారిపోయింది.

'నేను చస్తేగాని వాళ్లు రారు. ఎందు కొస్తారు?.. కర్మకోసం వచ్చి, ఇల్లు వాటానేసు కొని, మిగిలిన వాళ్లని పంచుకొని, ఎవరి దారిన వాళ్లు వెళ్లిపోతారు...'—అని రాఘవయ్య మన

మలో పదే పదే మథన పడసాగాడు.

కనీసం కొడుకుల దగ్గర్నుంచి సానుభూతి ఉత్తరాలేనా లేవు. ఇంటి పరిస్థితి దిగనాసిల్లి పోతూంది. కనిపించిన వాళ్లనందర్నీ చేయిజాచి, యాచించవలసినదుర్గతి పడుతూంది. కుది మట్టంగా ఇల్లు కూలిపోతున్నట్టుంది.

తన కడుపునొప్పికి ఆ మాత్రలు వేసుకొంటేనే ప్రేగుల్లో ఇంత శాంతి...

ఆ రోజు...

సుభద్ర మనసు మనసులో లేకుండా, రెక్కలు విప్పుకొని, ఎక్కడికో ఎగిరివెళ్లి ఉక్కవలలో చిక్కుకుంది. తన పట్ల సానుభూతి వర్షం కురిపిస్తున్న నాగార్జునరావు. ఏదైతే అభిమాన విధానమో అచ్చోట హృదయామృతం ప్రవహిస్తున్న నాగార్జునరావు—తన ఎడారి జీవితంలో ఒయాసిస్సు పొంగినట్టు పొంగుతున్నాడు.

సాయంత్రం...

రక్త కీలలు కక్కుతూన్న సంధ్య మృత్యూన్ముఖమైనట్టు పరిదేవన చేస్తున్నది.

మృత్యు శ్వాసలా హోరున గాలి.

రాత్రి-భయంకర స్వప్నంలా ఉంది బ్రతుకు...

రాఘవయ్య కడుపులో భయంకర బాధలోంచి మృత్యు కీల ఉద్భవించి, అగ్ని పర్వతాలు క్రక్కిన లావాద్రవమై రక్తం నరనరాల్లో పారుతూంది...

సుభద్రా, పిల్లలూ బాధలు మరిచి ప్రశాంతంగా నిద్రపోతున్నారు.

రాఘవయ్య బడుగు దేహం... బాధలు భరించలేక ప్రపంచాన్ని ఆశించలేక—పండిన వయస్సుతో, ఎముకలగూడుతో గభీల్మని పెరట్లో నూతిలో దూకేశాడు. కెవ్వున కేక వినిపించింది. నూవనతా కూపంలో పెద్ద బండరాయిపడ్డట్టు సుభద్ర నిద్రలోంచి త్రుళ్లిపడిలేచింది.

'నాన్నా!' అని ఎలుగెత్తి పిలిచింది.

తండ్రికోసం విలవిల వెదికింది.

ఇంకెక్కడి తండ్రి?

హృదయకూపంలో ప్రతిధ్వనించిన చప్పుడు పెల్లుబేగి—నూతి దగ్గరకు పరుగెత్తింది.

సెమమూలుగుతో నూయి మ్రోతపెడుతూంది. భయంతో క్రక్కదలిపోయిన, ఆమె ఎముకల్లో కాలిన వాసన—వాతావరణం గుప్పుమంది. దిక్కు తెలియక కెవ్వున కేకవేసింది.

పెరటి మొండిగోడ ఆవలిబాటమీద తనకు పరిచితమైన చప్పుడు—గుస్సేళ్లు విప్పుకొంటూంది. సహాయంకోస మన్నట్టు ఎలుగెత్తి పిలిచింది.

వినవట్టు మఖ్యపెట్టి వెళ్లిపోతుంటే, పరువెత్తుకెళ్లి వీధిలాంతరు వెలుగులో, ముఖబింబం అద్దంలా పడుతూంది.

'మీరు సమయానికి దేవుళ్లా వచ్చారు. మానాన్న... మానాన్న...'—సుభద్ర కంఠం పూడుకు పోయింది.

నాగార్జునరావు సుభద్ర సు స్పష్టంగా తనను గుర్తించినందుకు సిగ్గుపడి, సుభద్ర వెంట

# పరాజితులు

నడిచాడు.

'ఆయన కప్పుడప్పుడు కడుపునొప్పి వస్తుంది. ఆబాధ భరించలేక... నూతిలో పడిపోయారు'...

ఆమాటల వెనక ఏదో నిగూఢ సత్యముండి ఉంటుందని, నాగార్జునరావు అనుమానంతో, 'మీరుండండి! ఇద్దరు ముగ్గుర్ని తీసుకొచ్చి పైకి లాగాలి'—అని వెళ్లి బయట్నుంచి పగ్గాలూ, కూలీలనూ తీసుకవచ్చాడు.

నూతిలోకి ఒకడు దిగి, నడుముకు, కాళ్లకు పగ్గాలు కట్టి, మొత్తానికి బయటికి లాగారు. నుయ్యి అంత లోతులేదు.

ఈ సంఘటనకు, చుట్టు ప్రక్కల వాళ్లు లేచి, తొంగిచూసినట్టయింది సుభద్రకు—

ఇంట్లో పిల్లలూ, తమ్ముడూ లేచి, తండ్రి పరిస్థితిని గమనించి ఘొల్లున ఏడవడం మొదలు పెట్టారు.

పచ్చగా చివురించిన కోరికల్లా మొలిచిన గడ్డి మీద రాఘవయ్యను పడుకోబెట్టారు....


'ఇంకా ఊపిరి. శరీరం వెచ్చగాఉంది. నీళ్లు కూడా అట్టే తాగలేదు. ఫరవాలేదు బతుకుతాడు'—అని ముఖంలోకి చూశాడు. బాధలను దుఃఖాలను కరిగించుకొన్నట్టుంది.

గెడ్డం మాసిపోయి, గుండెలను దూసుకు పోతూన్నట్టుంది.

పసరు నీరుతో పెదవులమీద దాహం ఆరిపోతున్నట్టుంది. ముడతలు పడిన మొగం మీద ముడతల్లో నలుగుతూన్న నీరు—కన్నీరులా మరుగుతూంది!

రాఘవయ్య ఊపిరి విడుస్తున్నాడు.

నాగార్జునరావు చేయవలసిన ప్రథమ చికిత్స చేశాడు.తడిగుడ్డలు తీసేసి పొడి గుడ్డలు చుట్టబెట్టాడు.



శ్రమజీవులు

చిత్రం—ఎస్. రత్నాకర్ (విజయవాడ)

సుభద్ర కృతజ్ఞతగా నిట్టూరుస్తూ, 'నా తండ్రికి ప్రాణదానం చేశారు. లేకపోతే...ఈ అర్ధరాత్రి ఎవరిక్కావాలి? మాసంగతి?'... అని వాపోయింది.

సుభద్ర ముఖంలోకి నాగార్జునరావు తల వంచుకు చూశాడు. ఆ వదనం కలువకన్నె కమ్మని వికసనంలా ఆవెన్నెల్లో వెల్తురు పొరలను చీరి సొగులు పెడుతూంది. విడద కన్నులో ఏనాడో ఆరిపోయి, జారిపోయిన కాటుకరేకలు అవ్యక్తమధురిమలను స్పర్శిస్తున్నాయి.

'మీరు పునర్వివాహం ఎందుకు చేసుకోకూడదు?' అని, ఎందుకో అడగాలనిపిస్తూంది తనకు. కాని, సంసారపు బరువుతో క్రుంగిపోయిన రెప్పలు విప్పాలనిపించడం లేదు ఆమెకు!

'వెళ్లొస్తా'—అంటూ లేచాడు.

ఆమె పెదవులు వారిస్తున్నట్టున్నాయి.

'మీరు వెళ్లితే, నన్ను భయం మింగేసేలా ఉంది. ఇంకెంతో ప్రొద్దు లేదు. తెల్లవారగానే వెళ్లిపోదురుగాని'... అంది సుభద్ర కాలిబొటన వేలు నేల రాస్తూ.

ఇద్దరూ ముసలాయనున్న గదిలోకి సాయం పట్టారు. పిల్లలు ఎక్కడి వాళ్లక్కడ నిద్రలో కూరుకు పోయారు. చంద్రుడు మబ్బులవెనక్కు తప్పుకొన్నాడు. ఇంటి వాతావరణం ప్రశాంతంగా నిద్రలో మునిగిపోయివుంది!

నాగార్జునరావుకు ఇంటి పరిస్థితు లవగతమవుతున్నాయి. ఎంత ఆత్మాభిమానంగల ఆడబిడ్డ! ఈ సుభద్ర... తన తల్లితోగాని, చెల్లెలితో గాని, తన సంసారపు నిప్పచ్చరాన్ని గురించి, ఎప్పుడూ పల్లెత్తి మాటాడేది కాదేం?...

సగం కూలిపోతున్న యిల్లు... గుండెల్లో ముల్లులా గుచ్చుకొంటూంది.

'వాళ్లసంసారాలు వాళ్లకి బరువై కూర్చున్నాయి. నాన్న ఉత్తరాలు రాసినా, వాళ్లేదో పిచ్చి వ్రాతలని కొట్టిపారేస్తారు! సమయానికి, అమ్మలేకుండా పోయింది. ఆవిడ రోగం నయం కావడానికి, డబ్బు లేక నిన్న పందిరిమంచం అమ్మి పారేశాం'—

'ఆ మంచం అమ్మి పారేశారా?'

'మానాన్నకి ఎప్పుడో ఉప్పెనలా వచ్చి పడుతుంది కడుపునొప్పి. ఆ బాధకి తలొగ్గలేక ఇంత అఘాయిత్యానికి తలపడ్డాడు కాబోలు! జీవితం మీద ఎప్పుడూ ఎన్నో ఆశలు పెట్టుకొని, నేటికంటె రేపు బాగుంటుందని భవిష్యత్తుని గురించి ఎన్నో కలలు గనే ఆయన్ని నిరాశ ముంచెత్తింది'—అని సుభద్ర నాగార్జునరావు కళ్లల్లోకి చూసింది.

నాగార్జునరావు మనసులో అడగాలనుకొని, అదే అడిగేశాడు.

'... పునర్వివాహం చేసుకోకూడదా?'

'... చేసుకునేం చేయాలి? కొన్నాళ్లు ఆ ... మానాన్న బాధపడ్డాడు. నా జీవితం ... ఉంచేసింది విధి. మా పరిస్థితులు చూస్తూ మీరు ఆ మాట ఎలాఅంటు

న్నారో అర్థంకావడం లేదు నాకు!

పెళ్ళికాని కన్యల వివాహాలకోసం—కట్నాలు కానుకలు ఇచ్చుకోలేక కన్యాదాతలు కాళ్లకు బం పాలు కట్టుకొని తిరుగుతున్నా పెళ్లిళ్లు కాని ఈ రోజుల్లో—నా ముఖంచూసి, ముందుకొచ్చే సంస్కార మెవరి కుంది చెప్పండి! మీరే చెప్పండి!'—

నాగార్జునరావు హృదయంలో మూలమూలలు వెదికాడు. గర్భస్థశిశువు అంతర్గీతిలా, లోప ల్లోపలే, 'నేను, నేను' అని, అతని రుధిర చ్ఛాయలో అణగారిపోయింది.

నాగార్జునరావు నోరెత్త లేదు.

రాఘవయ్య కళ్లుతెరిచి, 'నేను చావలేదూ?' —అని మూలిగాడు మూగ కన్నుల్లో!

'నాన్నా!' అని తండ్రిని కౌగిలించుకొని బావురు మంది సుభద్ర—

చలితో ఎముకలు కరకర సలుగుతున్నాయి.

'మీరే నన్ను కాపాడారు'—నాగార్జునరావును చూపింది. రాఘవయ్య కళ్లలో కన్నీటి సుడి తిరిగింది. 'ఎందుకు బతికించావు నాయనా!' —అన్నట్టు మూలిగాడు.

నాగార్జునరావులేచి, కళ్లతోనే సెలవు తీసుకొని వెళ్లిపోయాడు.

సుభద్ర గుమ్మంవరకూ యాంత్రికంగా నడి చింది.

• • •

తెల్లవారేసరికి ఊరంతా ఉప్పు చ్రేలినట్టు పేలింది. తెలిసిన వాళ్లు వచ్చి చూసిపోతున్నారు, నూతిలోపడిన ముసలి మనిషి బ్రతికి బయట పడ్డాడని—

మనిషిపడిన నూతినీ, నూతిలోపడిన మనిషినీ-చూడ్డం ఒకవింతగా సనిగట్టుకొని, వచ్చి జనం తొంగిచూసి వెళ్లిపోతున్నారు.

'బతకలేక చచ్చాడు పాపం!'

'అహా! చావలేక బతికాడు'—ఎవరినోరూరి నట్టు వాళ్లు దీవించి వెళ్లిపోతున్నారు.

'బండెడు సంసారం! కొడుకులు ఉద్యోగాల్లో ఉన్నా కానీ డబ్బుపంపరు! ఆడపిల్ల రెక్కల కష్టం మీద సంసారం నడుస్తోంది'—

గుసగుసలు పోతున్న జనం సుభద్రను కూడా ఒక కంటితో చూసి వెళ్లిపోతున్నారు.

చిత్రమైన లోకం!

అక్కరలేనప్పుడు కావలసినంత సానుభూతి కురిపించేటపుడు, కురిపించి, అవసరమైనపుడు అదంతా ఒక్కసారే ఎగబీల్చేస్తుంది!

సుభద్రకు, ఆలోజంతా ఊపిరిసలపకుండా తండ్రిని కనిపెట్టుకు ఉండడానికే సరిపోయింది. ఈ లోపులో ఒకటి రెండుసార్లు నాగార్జునరావు వచ్చి పలకరించి వెళ్లిపోయాడు. డాక్టర్ను కూడా తీసుకొచ్చి, ఇంజెక్షన్లనీ ఇప్పించాడు. సుభద్ర వీటి కన్ను చెప్పాలో చెప్పకూడదో, అర్థం కాక కళ్లప్పగించి, ఊరుకొంది.

మరునాడు సాయంత్రం—అమ్మలకి పాఠం చెప్పడానికి వెళ్లింది. ఇంట్లో ఎలాంటి అలికిడీ వినిపించలేదు. తలుపులు ఓరగా తెరిచేఉన్నాయి. లోపలికి వెళ్లింది.

ఒకగది కొద్దిగా తెరిచిఉంది. సుభద్ర లోపలికి తొంగిచూసింది. ఎదురుగాఉన్న అద్దంలో తన ప్రతిబింబం పలకరించింది! నాగార్జునరావు ఒంటరిగా కుర్చీలో కూర్చుని, ఏదో పుస్తకం ముందు వేసుకొని ఆలోచనలో మునిగిఉండి, తలపైకెత్తి చూశాడు.

'రండి! సుభద్రా! రండి! అమ్మావాళ్లూ సినిమాకని వెళ్లారు.'

'ఐతే, నేను వెళ్లిపోతున్నా'—అని సుభద్ర వెనక్కు తిరిగింది.

ఆమెతో, ఎన్నో, ఏవో అంతుతేలని విష యాలు,చర్చించి, నిర్ణయానికి రావాలనే ఆకాంక్ష అతని కళ్లల్లో ప్రతిఫలించింది.

షెల్లీ, షేక్స్పియర్ ఇత్యాది పాశ్చాత్యుల ఫిలాసఫీ చదివాడు. అనేక పాశ్చాత్య నవలాకారులను అధిగమించాడు.

ఎవరికీ అంతులేని అగాథం స్త్రీ... భారతీయ నవలాకారుల్లో శరత్ దగ్గరికొచ్చి ఆగినపుడు అతని జిజ్ఞాస మిన్ను ముట్టింది. స్త్రీ జీవితంలో మానసమానసత్వాలలో లోతులు తరచింది ఒక్క శరత్తా? అనిపించింది నాగార్జునరావుకు...

తను పేర్చిన పుస్తకాల బీరువాలోంచి, అనేక జీవితాల చరిత్రలు సాగరాలై ఘోషిస్తున్న ట్లున్నాయి.

'ఉండండి! వెళుదురుగాని...' గుమ్మందాటిన, ఆమె అడుగులు ఆగాయి.

సంభాషణ ఎలా ప్రారంభిస్తే, రక్తికడు తుందో అంతుపట్టక—'మీనాన్నగారి వంట్లో కులాసా?'—అని జవాబుకోసం ఎదురుచూడకుండా, 'పాపం! మీరింత చిన్న వయస్సులో మోయ రాని బరువు మోస్తున్నారు. మీ అందం చందం అడవి గాచిన వెన్నెలై పోతోంటే ఎవరికీ పట్టదేం?' అని లోకంమీద ఆవేశం చూపించాడు.

సుభద్ర తన అందాన్ని అద్దంలో చూసుకొని, తల వంచుకొంది.

కోమలమైన కోలముఖానికి, కావిరంగు తిలకం ఎంత మనోహరంగా ఉంటుంది?


బోసిపోయిన మెడమీదనుంచి, బంగారు ఆభర ణాలు ఎంత విందుదనాన్ని సమకూరుస్తాయి?

కన్నుల్లో కలలవలె రేగుతూన్న ముంగురులు ఉంగరాలు తిరిగి, మనసును ఉయ్యాల లూపు తూంటే దేహమంతా ఆనంద తరంగాలలో డోల లూగకుండా ఉంటుందా?

అరుణ రాగ రంజితమైన అధరాలు, అనురాగ విధులను ప్రోవుచేసుకొని, ఆశగా చూస్తున్నట్టు న్నాయి.

నాగార్జునరావు కమ్మని ఊహలు చివురి స్తున్న మనో వేగంతో—ఆమెను పర్యాలోకి స్తున్నాడు.

ఉన్నట్టుండి సుభద్ర కనులవెంట పిలిస్తే పలికినట్టు బొటబొట కన్నీరుబొట్లు బొట్లుగా రాలాయి.



భక్తిపారవశ్యం
చిత్రం—ఎ. వి. సుందరరావు ([illegible])

ఆమె కనుల క్రింద కన్నీరు చేతులతో తుడవా లని అతని హస్తాలు ఆత్రపడ్డాయి. అతని పెద వులు వ్యక్తావ్యక్తంగా కదలినట్టు కనిపించింది.

ఆమె నేత్రాలలో హృదయ తలుపులు తెరిచి ఆవి లోని భావాలు, సుస్పష్టం చేసుకోవా లను కొంటున్నది ఆత్మ.

నాగార్జునరావు లేచాడు. డ్రెస్సింగు బల్ల ముందుకెళ్లి, ఇంత కుంకాన్ని తీసి, ఆమె నుదుటి మీద అంటించాడు.

సుభద్ర చేతుల్లో ముఖం దాచుకుని బావురు మంది.

'సుభద్రా! మీరలా విచారిస్తే నేను సహించ లేను. ఆనందంగా ఉండండి!'—అని అలవోకగా దగ్గరికి తీసుకున్నాడు.

'మీరు అందంగా అలంకరించుకొంటే, నాకు చూడాలని ఉంది. కళ్లకి కాటుక రేకలు దిద్దు కోండి! ఇదిగో! ఈ పూలు జడలో తురుము కొంటే—ఎంత అందంగా ఉంటారో? మీకే తెలుస్తుంది'—అని ఆమెను తన హృదయానికి హత్తుకోబోయాడు.


ఆమె విదలించుకొని, దూరంగా జరిగి, 'నన్ను ముట్టుకండి! నేను పతితురాల్ని కాలేను. మీలా నేను కాలుజారలేదు... నా మానాన నన్ను బతక నీయండి!'—అనిగాద్గదికంగా గొంతు పెకల్చింది. చరచర మెట్లు దిగి నడిచి వెళ్లిపోయింది. నుదుటి మీద కుంకుమరేఖ ఆమె చేతిలోనే చెదరి, చెరిగి పోతూంది.

నాగార్జున రావు ఆమె రక్తంలో కరిగిపోయిన సంప్రదాయాన్ని స్పర్శించలేక నిట్టూర్చాడు.

అతనికి —'పాపం! అమాయకురాలు'—అని పించింది! ఎవరో తరుముకుని వస్తున్నట్టు సుభద్ర చరచర నడిచి వెళ్లిపోతూంది!

• • •

సర్వ సామాన్యమైన జీవిత సంసారాల్లో హఠాత్తుగా మార్పులు రావడం సంభవం కాదు.



శ్రీ రామకృష్ణ మఠ్, బేలూరు   ఫోటో—నాగావధుల కృష్ణయ్య (మద్రాసు-17)

# పరాజితులు

అందుకే సుభద్రకు రోజులు మామూలుగా గడిచి పోతున్నాయి.

తండ్రికి బతుకుమీద విరక్తి కలిగి ఆత్మహత్యా ప్రయత్నానికి తలపడినప్పట్నుంచీ, మరింత ముభావంగా ఉంటూ వచ్చాడు. అంతగా బయటికి కదలడం లేదు.

సుభద్ర జరిగిన సంగతి అందరికీ తెలియ పరిచి– సానుభూతి ఉత్తరాలు మాత్రం రప్పించు కొంది—తల్లి ఆ సంగతి విని ఘొల్లున ఏడిచిం దట!

ఇక సంగీతం పాఠాలు ఒకటి రెండు తగ్గినా ఉన్న పాఠాలు శ్రద్ధగా మెచ్చికోలుగా చెప్పడానికి అవకాశం పెరిగింది.

నాగార్జున రావు మంచి, తప్పించుక తిరగాలని మనసెందుకో మాయచేస్తూంది. కాని, అతను తననుంచి దృష్టి మరలించుకోలేదని అంతరాత్మ వాక్కు చెపుతూంది.

తమ వీధినుంచి, అతను మరెప్పుడూ ప్రేమ తిలకం ఇంటికి వెళ్లినట్టు అడుగుల ధ్వనిని మనస్సు గుర్తించ లేదు! అదికొంత తనకు ఆత్మ సంతృప్తి కలిగించింది. అతను మరింత దిగ జారి పోకుండా తన మాటల వల్ల కొంత అడ్డ గలిగానేమో అనే ఆశ—లేశమాత్రం గుర్తించు కొంది!

తల్లి కేమాత్రం జబ్బు నయం కాలేదనే ఉత్తరాలువస్తున్నాయి. పిల్లలు చాలీచాలని తిండి, అందీ అందని బట్టలతో—చదువులు సాగించు కొంటున్నారు.

తమ్ముడికి ఆయుర్వేద నిలయం భిషగ్వరులు జీతం అయిదు రూపాయలు పెంచినా ఐదురెట్లు పనెక్కువ చేయించుకొంటున్నారు. తన చిన్నన్న గారు— ఇలాంటి ఇంటి పరిస్థితుల్లో జీవించడం కష్టమని దేశాంతరాలు పట్టిపోయాడని వార్త లువస్తున్నాయి. అతన్ని తన తండ్రి ఏనాడూ గుర్తించలేదు.

ఇక సుభద్ర స్వంత విషయం—ఏమీలేక పోయినా ఊరంతా గుప్పుమంది—తనకూనాగార్జున రావుకూలేనిపోనిసంబంధాలుఅంటగట్టడానిక్కూడా జంక లేదు జనం. తమను గురించి, ఏవో కట్టు కథలు కూడా ప్రచారం చేయబడుతున్నాయి.

సుభద్ర కివన్నీనమ్మశక్యంగాకుండా ఉంది! ఇవి విన్నప్పుడు ఆశ్చర్యంతో ఉక్కిరి బిక్కిరయేది.

ఏ పాపం ఎరుగని తన మీద సృష్టింపబడు తూన్న అభాండాలు యథార్థం చేయాలనాలో కంతపవ? ఒకనాటి రాత్రి!...

మళ్లీ అతని అడుగుల చప్పుడు ఆకర్షించింది తనను గోడదగ్గరికి వెళ్లి నిలబడి చూసింది. అతను వెనుదిరిగి చూశాడు. 'మీరు మళ్లీ మొదలు పెట్టారా?'—అన్నట్టున్నాయి ఆమె చూపులు...ఆగి వెనక్కు తిరిగి వచ్చాడు.

'నేనంటే మీకు కోపమా?' అన్నాడు సుభ ద్రను చూసి.

'లేదు. ఐనా మీరు నా మాట మన్నిస్తారను కొన్నాను. మీ సుఖ భోగాలకి అడ్డురావడానికి నేనెవర్ని?'.... అని వెనుదిరిగి వెళ్లిపోయింది.

అతను వెనుదిరిగి వెళ్లిపోయాడో లేదో తన దృష్టికి రాలేదు.

మీరెందుకు మళ్లీ పెళ్లి చేసుకో కూడదు? అని ఆయన్ను ప్రశ్నిస్తే... తిరిగి అదే ప్రశ్న ఆయన తనను వేస్తే ఏం సమాధానించగలదు?...

ఇలా ఊహల పరంపరలను మెదడు గాలిబుడ గల్లా ఊదుతూ, ప్రక్కనంటిపెట్టుకొని, కళ్లతో కలలను పొదుగుతూంది!

... తన ఒత్తయిన కీల్జడలో పూచిన, వసం తాల నంత సొలుగా మొల్లలూ, మల్లెలూ మాలలు మాలలుగా ఊగుతుంటే....

తన ఫాలతలంమీద, కుంకుమరేఖలు దిద్దు తూన్న నాగార్జున సాగర్‌రావుహస్తం... నున్నని చెక్కిళ్లను స్పర్శిస్తున్నది. కన్నుల అంచులందు దిద్దుకొన్న కాటుకరేకలు, వెచ్చని చూపులకు... కరిగి ప్రవహిస్తున్నట్టున్నయి...

... తనూ నాగార్జున రావూ...

తన చెక్కిళ్లమీద కాటుక చుక్కలో గూడు కట్టుకొన్న అందాల కోరికలూ...

కళ్యాణ మండపంలో అడుగు పెడుతూంటే —కల ఫక్కున పగిలింది..

సుభద్ర లేచి, కనులుతెరిచి, చిత్రమైన ఈ కళ్యాణ ప్రణయానుభూతికి పరవశత్వంలో మునిగిపోయింది. ఏమో? ఈ కలే నిజం కాకూ డదా?

• • •

'మీ అన్నయ్య మరి పెళ్లిచేసుకోరూ?'

'ఉహుఁ! చేసుకోడట! అంతా అదోరకంతత్వం అంటుంది అమ్మ. బతిమిలాడినా సరే వద్దన్నాడు' —అమ్మలు అంటూన్న మాటలు విని తల్లి వచ్చింది.

'ఔనమ్మాయీ! ఈ మధ్య వాడి పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. పరధ్యానంగా ఉంటాడు. ఆఫీసుకు సెలవుపెట్టేశాడు రెణ్ణెల్లు. నలు గురూ నాల్గు విధాలా ఆడిపోసుకుంటున్నారు. నాకుమాత్రం నమ్మకం లేదనుకో!... కడుపు చించుకుంటే కాళ్లమీద్ద పడుతుంది! నిజమెంతో తెలీదుగాని, అనుకొంటే చాలు భయం!... అందుకే పళ్లు గిట్టకరుచుక్కూచున్నాం. ఏ పుట్టలో ఏపాముందో ఎవరికి తెలుసు?'...

ఆవిడ ధోరణి సుభద్ర కంతు చిక్కలేదు. తీగకదిలిస్తే డొంకంతా కదిలినట్టు కదులు తున్నారు ఇంటి వాళ్లు. సుభద్ర సంగీత పాఠం పూర్తి చేసి ఇంటికి వచ్చేసరికి — తండ్రి దగ్గర కొత్త గొంతు వినిపిస్తూంది. అది తనకు పరిచిత మైందే!

'మీ రెవ్వరయినా చెప్పండి! మీ స్వార్థంకోసం, ఆ అమాయకురాలి జీవితం బలిచేయకండి! మళ్లీ పెళ్లిచేసి సుఖపెట్టండి! మానవత్వం అంటే భ్రమకాదు. అవన్నీ తెలిసిన పెద్దలు మీకు నేను చెప్పదగిన వాణ్ణి కాదు'—అని లేచాడు.

ముసలాయన ఊఁ కొడుతున్నాడు.

నాగార్జునరావు బయటికొచ్చేశాడు. గుమ్మం దగ్గర నిలబడి వింటూన్న సుభద్ర ఎదురైంది.

(తరువాయి 54 వ పేజీలో)

# ఎదురీత!

**కె. సభా**

పసుపు పచ్చని పూలతో ప్రకృతి కాంత
నవ్వు శోభను తిలకించి నా యెడంద
పులకరించిన తరుణము పువ్వు పువ్వు
నందు నీ మూర్తి కన్పించు నెందుగన్న!
కనులు మిరుమిట్లు గొల్పు శృంగారములును
వీనులకు విందు లొనగూర్చు గానములును
జిహ్వా చాపల్యమునకు విచిత్ర రుచుల
నెవరు నేర్పిరి నెమిలికి నృత్యగతుల?
ఎన్ని చేసిన నేమి యందున్న మనిషి
క్రొత్త జీవిని సృష్టించు కొనగలేడు?
ఉన్న సౌందర్యములు చెడుచున్న వౌర
ప్రకృతి నెదిరించువారికి వికృతి మిగిలె! *

# పరాజితులు

( 40 వ పేజీ తరువాయి)

ఒక్క క్షణం ఇద్దరి మధ్య మెరుపు మెరిసినట్టయింది.

నాగార్జున రావు తలవంచుకు వెళ్ళిపోయాడు.

'అవున్రా! సుభద్ర! ఆ అర్జునుడు నిన్ను పెళ్ళి చేసుకోవాలనుకొంటున్నాడు. నాక్కూడా బాగానే ఉంటుందనిపిస్తోంది. ఊళ్ళో ఉన్న అప్రథ కూడా తొలగిపోతుంది. ప్రపంచానికి కొంత సంస్కార పాఠం చెప్పినట్టవుతుంది. ఈ పరిశ్రమ—సంసారం బాదర బందీ ఎప్పుడూ ఉండనే ఉంది. ఒకనాటితో పోయేది కాదు. ఈ బురదలోంచి పైకి వెళ్ళు. నీవయినా సుఖపడు. నేను చాలా రోజుల్నుంచి పడుతోన్న ఆశ నెరవేరినట్లనిపిస్తోంది! ఆ సుఖభోగాలే నాకు కావల్సినవమ్మా!'—అన్నాడు రాఘవయ్య.

'నాన్నా!'—అని సుభద్ర పైట చెంగుతో కళ్ళు అద్దుకొంది. ప్రౌఢయిన తన జీవితంలో ఒక్కసారి తొలకరించినట్టయింది. ఆకాశంలో పుట్టిన మబ్బులను చూసి నెమలి పురులు విప్పి ఆడినట్టు మనసు మురిసియాడింది! క్రొత్త వలపు చివుళ్ళతో చిగురిస్తున్నాయి ఆశలు...

ఎడారిలో ఎండమావులు నిజమవుతున్నాయా? తనను తానే నమ్మలేక పోయింది సుభద్ర...ఆయువ కోసం వస్తు పిలుస్తున్న యథార్థ దృశ్యాలు కావాలని బ్రహ్మదేవుడో వ్రాసి ఉంచి కాబోలు!

అంధకారం పటాపంచలై ఎందుచూచినా వెలుగు తెరలు జరజర దిగిపోతున్నాయి.

పిల్లలు ఆనంద తరంగాలై, 'అక్కా, అక్కా' అని చుట్టుముట్టారు.

సుభద్ర కళ్ళల్లో కరడుగట్టిన సిగ్గు కరుగుతూ న్నట్టుంది!...ఎక్కణ్ణుంచి వచ్చిపడ్డాయో సిగ్గు తెరలు... ముసుగులు వేసుకొని ముడిగి పోయింది సుభద్ర...

'ఆయన ఎంత మంచివారు!'—అని పెదవులు ప్రణయ మంత్రాన్ని ఉచ్చరించాయి!

పిల్లల్నందర్నీ కౌగలించుకొని ముద్దులాడింది. ఆనందంతో రాఘవయ్య కనులు చెమర్చాయి.

తొలకరింతలూ, వలపు పులకరింతలూ ఎంత సేపు? పోస్టు బంట్రోతు బయట సైకిల్ గంట ఘణఘణ మ్రోగించాడు.

'టెలిగ్రాం!'

ముసలాయన టెలిగ్రాం చదువుకొని కుప్ప కూలిపోయాడు. 'మీరింక తల్లిలేని బిడ్డలై పోయారు, అమ్మా!'—అని చిన్న పిల్లవాడిలా వెక్కి వెక్కి ఏడ్చాడు.

విశ్చేష్టురాలై సుభద్ర 'అమ్మా!' అని తల్లినిపిలుస్తూ నిలువునా నీరై పోయింది.

కళ్యాణ ఘడియలు దగ్గర పడ్డాయనుకొన్నవి ఒక క్షణంలో మృత్యు విషఘడియలై పోయి ఊరుకొన్నాయి.

సుభద్ర పిల్లల్ని కౌగలించుకొని, 'ఈ పిల్లల్ని విడిచి నే నెక్కడికీ పోను నాన్నా! నాకు పెళ్ళి పెడాకులూ వద్దు. నేను పోతే, వీళ్ళంతా ఏమయి పోవాలి!' అని వలవల ఏడ్చింది.

ఒక్కసారి మహోన్నత శిఖరం కొనకు చేరుకొన్న వ్యక్తిని, పర్వత పాదతలానికి ఏదో భయంకరమైన అదృశ్యహస్తం పడద్రోసినట్టుయింది రాఘవయ్యకు! ★

# మన ఢిల్లీ లేఖ

( 4 వ పేజీ తరువాయి)

లను ఉల్లాసపరిచే దేనినైనా ఆనందంగా స్వీకరిస్తారు'' అని ఆయన అన్నారు.

## గాంధీజీ సహచరుడు

దక్షిణాఫ్రికాలో గాంధీజీతో కలిసి పని చేసిన 83 సంవత్సరాల వృద్ధు శ్రీ ఆల్బర్ట్ హెచ్. వెస్ట్ ఇటీవల ఢిల్లీలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇండియాలో భాగ్యవంతులకు బీదవారికి మధ్య ఉన్న అంతరం తనకు దిగ్భ్రమ కలిగించిందన్నారు. ''భయంకర ప్రమాణంలో ఉన్న ఈ అంతరమే, దానిని నిర్మూలించటం ఎంత గొప్ప అవసరమో ప్రభుత్వానికి, మంత్రులకు స్పష్టం చేసి ఉండాలి'' అని ఆయన అన్నారు.

నిరాశగా మాట్లాడటం తన అభిమతం కాదనీ, అయితే ప్రజలుకూడ తమ పరిస్థితిని మెరుగు పరుచుకోవటానికి ఏమీ చెయ్యటం లేదన్నది తనకు బాధ కలిగిస్తున్నదనీ ఆయన అన్నారు.

ఈ శతాబ్దం చివరివరకుకూడ దేశంలో దారిద్ర్యం ఉంటుందని ప్లానింగ్ కమిషన్ చెప్పిన జోస్యం ఆయనను విచారంలో ముంచి వేసింది. నలభై సంవత్సరాల తర్వాత అందరికీ కావలసిన తిండి దొరుకుతుందనే ఆశ, అంతగా ఆనందింపజేసేది కాదని ఆయన అభిప్రాయ పడ్డారు. దేశాన్ని దారిద్ర్యంనుంచి తొలగించ టానికి మించిన గొప్ప పని ఏమీ ఉండబోదని ఆయన అన్నారు. ఈ సందర్భంలోనే ఆయన ఒక పశ్చిమ బెంగాల్ గ్రామాన్ని దర్శించి నప్పటి విషయాన్ని ప్రస్తావించారు. తమ పరిస్థితిని మెరుగు పరుచుకోవటానికి అక్కడి ప్రజలు ఏమీ చెయ్యటంలేదని ఆయన అన్నారు. ''అక్కడ నేను, పడిపోవటానికి సిద్ధంగా దీనావస్థలో ఉన్న ఒక చిన్న గుడిసెను చూశాను. కొద్ది ప్రయత్నంతో దానిని చక్క జేయవచ్చు. కాని అదే లేదు'' అని ఆయన అన్నారు.

మన దేశానికి యాత్రగా వచ్చిన శ్రీ ఆల్బర్ట్ వెస్ట్ తాను దేశంలో చూసినదానిని బట్టి, ''దేశంలో గాంధీజీ ప్రభావం చాలవరకు అదృశ్యమవుతున్న'' దనే అభిప్రాయం వెలిబుచ్చారు. ''మరిచిపోయే తత్వం బాగా కనిపిస్తోంది. ప్రజలు తాము చెయ్యగలిగినదంతా చెయ్యటంలేదు'' అని ఆయన అన్నారు.

భారత దేశానికి నిజమైన మిత్రుడైన శ్రీ ఆల్బర్ట్ వెస్ట్, భారత దేశంలో ధనికులకు పేద వారికి మధ్యనున్న అంతరాన్ని చూసి దిగ్భ్రాంతి చెందారు.

—డి. సుబ్రహ్మణ్యం ★